జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :339 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 27 ఆగష్టు 2025






# మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి

**రైతులు,ప్రజలకు రుణాల విషయంలో తీరు మార్చుకోవాలి**

**ప్రజలను నియంత్రించేలా బ్యాక్ పాలసీలు ఉండరాదు**

**స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు**

అమరావతి: రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు.






## కరుణాకరరెడ్డిని తిరుపతి నుంచి
# తరిమికొట్టాలి

**జగన్ ప్యాలెస్‌లో తుపాకీతో బెదిరించి, దేవలోక్ భూములు లాక్కున్నారు**

**తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుపతిలో మీడియాతో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, పక్కన సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, పనబాక లక్ష్మి

తిరుపతి:పవిత్ర తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేసి, తిరుపతిలో లెక్కలేనన్ని అరాచకాలు, అవినీతికి పాల్పడిన భూమన కరుణాకరరెడ్డికి తిరుపతిలో ఉండే అర్హత లేదని.. ఆయన్ను ఇక్కడి ప్రజలే తరిమికొట్టాలని తితిదే పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. కరుణాకరరెడ్డి తన హయాంలో చేసిన తప్పులు కప్పిపుచ్చుతూ ప్రస్తుత పాలకమండలి, శ్రీవారి విశిష్టతపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం తిరుపతి పద్మావతి అతిథిగృహంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ‘అలిపిరి సమీపంలో అజయ్‌కుమార్ అనే వ్యక్తికి చెందిన దేవలోక్ ప్రాజెక్టుకు 2008లో వైఎస్సార్ ప్రభుత్వం భూమి కేటాయించింది. తర్వాత వైకాపా హయాంలో బెంగళూరులోని జగన్ ప్యాలెస్‌లో అజయ్‌కుమార్‌పై పాయింట్ బ్లాంక్‌లో గన్నుపెట్టి బెదిరించి భూములను బలవంతంగా ముంతాజ్ హోటల్‌కు బదలాయించారు. ముంతాజ్‌తోపాటు వైకాపా మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డికి కేటాయించిన ఐదెకరాలు, పర్యాటక శాఖకు కేటాయించిన భూమితో కలిపి 50 ఎకరాల వరకు తితిదేకు దక్కేలా ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ముంతాజ్‌కు అలిపిరి రోడ్డుకు తిరుపతి నగరం వైపు ఉన్న భూములు బదలాయించే అంశం ప్రతిపాదన మాత్రమే. పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకోలేదు. దీనిపై కరుణాకరరెడ్డి అనవసర విమర్శలు మానుకోవాలి’ అని పేర్కొన్నారు.

**రూ.వేల కోట్లు ఎలా సంపాదించారు?**

ఒకప్పుడు రోడ్లపై తిరిగిన కరుణాకరరెడ్డి రూ.వేల కోట్ల ఆస్తులకు అధిపతి ఎలా అయ్యారని నాయుడు ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో తితిదేలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన దోషులపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీవారిపై అదేపనిగా అబద్ధాలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఆయనకు జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. తిరుపతిలో భూమన కుటుంబం

అవినీతికి చిరునామాగా మారిందని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి విమర్శించారు. పరకామణిలో రూ.100 కోట్ల అవినీతికి పాల్పడిన వ్యక్తిని కాపాడి, ఆయన పెద్ద ఎత్తున లబ్ధి పొందారన్నారు. కరుణాకరరెడ్డి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని పాలకమండలి సభ్యులు దివాకరరెడ్డి, పనబాక లక్ష్మి పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## అధికారులను అప్రమత్తం చేసిన హోంమంత్రి



విశాఖపట్నం: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. భారీ వర్షాలంటే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలో పలు చోట్ల ఇప్పటికే వర్షాలు కురుస్తుండటంతో హోం మంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో దిశా నిర్దేశం చేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలపై మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు
# చుక్కెదురు

**ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత**



హైదరాబాద్: జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.




# స్థానిక ఎన్నికలపై కసరత్తు

**ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్**

**28లోపు ముసాయిదా జాబితా ప్రకటన**




# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం**

## ప్రభుత్వ భూమిని కబ్జా కాజేసిన ప్రభుత్వ అధికారి

**ఉదయం న్యూస్: దేవనకొండ ఆగస్టు 26**



దేవనకొండ మండల పరిధిలోని పొట్లపాడు గ్రామం నందు సర్వేనెంబర్ : 99 లో %RC(A%)324/2020, తేదీ 29/05/2020, న రైతు భరోసా కేంద్రం, హెల్త్ కేర్ సెంటర్, సచివాలయం నిర్మించుటకు దేవనకొండ మండల తహసీల్దార్ ప్రభుత్వ భవనాలు నిర్మించుటకు అనుమతులు మంజూరు చేశారు. అందులో రైతు భరోసా కేంద్రం నిర్మించారు,మిగిలిన స్థలంలో నిధులు మంజూరు కానందున ఖాళీ స్థలం గా మిగిలిపోయింది. మిగిలిన ఖాళీ స్థలం దాదాపుగా 12 సెంట్లు ఉండడంతో ఆ స్థలాన్ని గ్రామ పంచాయితీలో ఉంచడం జరిగింది. అయితే అదే గ్రామానికి చెందిన ఆ గ్రామ నివాసి %వీ+చీ=జు+టా% లో అవుట్సోర్సింగ్ టెక్నికల్ అసిస్టెంట్ ప్రస్తుతం పత్తికొండ ఏపీడి ఆఫీస్ లో ఎం.టీ.సీ గా పనిచేస్తున్న బోయ అశోక్ కుమార్ తండ్రి శ్రీనివాసులు ఈ ప్రభుత్వ స్థలం పై కన్నువేసి దొంగ పట్టాలు సృష్టించి 9/08/2025 తేదీనాడు సొంతంగా కంచవేసి రాళ్లు పాతుకున్నాడు రెండు నెలల క్రితం 99 సర్వే నెంబర్లు శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ నిర్మాణం నకు విడిచిన స్థలాన్ని కబ్జా చేయటానికి ప్రయత్నిస్తే గ్రామస్తులందరూ అడ్డుకున్నారు ,ఇప్పుడు ప్రభుత్వ స్థలం మీద కన్ను పడింది. అక్కడ ఉన్న ఒక్కొక్క ప్లాట్ ని మూడు లక్షలకు అమ్ముకోవాలని ప్రయత్నిస్తున్నాడు గతంలో ఇదే సర్వే నెంబర్లో %=జ%43/95 లో ప్లాట్ నెంబర్: 13,64,88 లో అదే గ్రామానికి చెందిన అశోక్ వాళ్ల తండ్రి శ్రీనివాసులు, తాత మల్లన్న, వీళ్లకు ఇచ్చిన ప్లాట్లను అమ్ముకున్నారు. ఆయన %వీ+చీ=జు+టా% ఉద్యోగి అయి వుండి ఆయన ఉద్యోగం చేయకుండా రాజకీయ సమావేశాల్లో పాల్గొంటూ రాజకీయ పలుకుబడి ఉందని బ్లాక్మెయిల్ చేస్తూ గ్రామంలో వర్గ విభేదాలు సృష్టిస్తున్నారు ప్రశాంతంగా ఉన్న పొట్లపాడు గ్రామంలో ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్నాడు అని ఆ గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొట్లపాడు గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి, ఆనంద్, కేసన్న, పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి:

**ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.ఎన్.డి.టి చట్టం"పై వర్క్ షాప్ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర మార్గాలు, లిఫ్టులు ఉన్నచోట అదనపు మెట్ల మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. 10 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉంటే ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రైవేటు అంబులెన్సును వారి ఆసుపత్రుల్లోనే నిలుపుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పనులను విధిగా చెల్లించాలని అన్నారు.
సిజేరియన్ కాన్పులలో కరీంనగర్ ముందుండడం బాధాకరమైన విషయమని అన్నారు. అనవసరంగా సిజేరియన్లు చేయకూడదని, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రయత్నించాలని సూచించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి వెలుగు చూస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సాధారణ డెలివరీలలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 శాతం డెలివరీలు పెరిగాయని తెలిపారు. ప్రతినెలా ఆన్లైన్లో సమర్పించాల్సిన ఓపి, ఐపి తదితర నివేదికలను 5వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ హాస్పత్రిలోనూ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే మందుల వివరాలు డిస్ప్లే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా,ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్, ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు, వైద్యులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వంతో కుటుంబాలకు ఆర్థిక భరోసా

**మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు 10 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే శ్యాంబాబు.**

**పత్తికొండ/తుగ్గలి:ఉదయం న్యూస్:**




రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన టిడిపి సభ్యత్వంతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు 10 లక్షల ఇన్సూరెన్స్ బీమా వర్తిస్తుందని పత్తికొండ శాసనసభ్యులు చేయి శ్యాంబాబు తెలియజేశారు.మంగళవారం రోజున నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జనవరి 3, 2025 రోజున రాయల చెరువు సమీపంలో కృష్ణపాడు రైల్వే స్టేషన్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తుగ్గలి మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ చౌదరి, భార్య సుమలత రోడ్డు ప్రమాదంలో మరణించారు.మృతి చెందిన వారికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్నందున తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును పత్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యాంబాబు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికి సభ్యత్వం స్వీకరించలేకపోయినా ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వాన్ని తీసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ మెంబర్ వెంకటపతి, తిమ్మయ్య చౌదరి,షాషావలి,రామయ్య, కోటేష్ గౌడ్ తదితర చెన్నంపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..! ఈ అంశాలపై కీలక చర్చ

**ఈ నెల 29న మంత్రివర్గ సమావేశం**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ఈ సమావేశాల్లోనే ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ.
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుంచి జరిగే అవకాశం ఉంది. ఈ నెల 29న మంత్రివర్గ భేటీ నిర్వహించనున్నారు. ఆ తరువాత రోజు నుంచి శాసన సభ సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్?కు మొదటి రోజు సభలో సంతాపం ప్రకటించనున్నారు. ఈ సమావేశాల్లోనే ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## కొమురవెల్లి మల్లికార్జునస్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన తిలకం బండారి,పసుపులో నకిలీ పర్వం అడుగడుగునా కనిపిస్తోంది.

**కొమురెల్లి ప్రతినిధి, ఉదయం న్యూస్**



దుకాణాల్లోని ప్యాకెట్లలో చూడటానికి పసుపు రంగుగానే ఉంటున్నా అవి పసుపు కొమ్ములతో చేసినవి కాదని తెలుస్తుంది. అసలు పసుపు వాసనే రాదు. ఒక్కో ప్యాకెట్ను రూ.5 నుంచి రూ.10 ధరల్లో విక్రయిస్తున్నారు. వాస్తవానికి స్వచ్ఛమైన బండారి కిలో ధర రూ.300 వరకు ఉంటుంది. వ్యాపారులు కల్తీ పసుపు ప్యాకెట్లను కిలోకు రూ.50-100 వరకు విక్రయించేస్తున్నారు. బయట దుకాణదారుల వద్ద భక్తులు ఇష్టంగా కొనుగోలు చేసి దేవుడి చెంతకు తెచ్చిన పసుపు, కుంకుమ చిన్న ప్యాకెట్లను విప్పకుండానే బుట్టలో వేసేస్తారు. ఆ బుట్ట నిండగానే అవన్నీ తిరిగి మళ్లీ వ్యాపారుల చెంతకే చేరుతున్నాయి. పసుపు బండారిని ప్రతి భక్తుడికి బొట్టుగా పెడతారు. మల్లన్న స్వామికి పెద్దమొత్తంలో దీన్నే కానుకగా అందిస్తుంటారు. పట్నం వేయడానికి కుంకుమ, వరి పిండితో పాటు పసుపు ఎక్కువగా వినియోగిస్తారు. మల్లికార్జునుడి ఎడమ చేతిలో బండారి ఉంటుంది. పవిత్రమైన పసుపు విషయంలో ఇక్కడ కల్తీ జాడలు కనిపిస్తున్నాయి. సెంటిమెంటును వ్యాపారులు నగదుగా మార్చుకుంటున్నారు. ఒక్కో కుటుంబం సగటున ఒక కిలో పసుపు కొంటుంది. భక్తులు ఒకరికొకరు ఒంటినిండా పసుపు చల్లుకుంటారు. ఆలయం నుంచి ఇంటికి భక్తులు బండారిని తీసుకెళ్తారు. నెల రోజుల క్రితం పసుపులో పురుగులు వస్తున్నాయని కొందరు ఫిర్యాదు చేశారు. బియ్యం పిండితో కల్తీ చేయడం వల్ల పురుగులు వస్తున్నాయంటున్నారు. సిద్దిపేట జిల్లాలో ఈ ఆలయం కలిసిన తర్వాత ఇప్పటివరకు ఈ విషయమై తనిఖీలు చేయలేదు.ఏటా భక్తుల రాక: 25 లక్షలుపసుపు అమ్మకం: 250 టన్నులు.డిసెంబరు నుంచి 4 నెలల జాతరలో బండారి: 25 క్వింటాళ్లుకల్యాణం, మహాశివరాత్రిలో పసుపు వాడకం: 10 క్వింటాళ్లు అమ్మకం జరుగుతుంది.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని డీసీసీబీ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు
వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, అన్ని శాఖల అధికారులకు , మీడియా మిత్రులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ సకల శు భాలు కలగాలని.. అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా... ఆనందంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూర్య నారాయణరెడ్డి సూచించారు.

# సిద్ధివినాయకవ్రతకల్పం



2.వ్రతాన్ని నక్తంగా చేయాలి (మహాస్వామి వారు స్వయంగా వారి అనుగ్రహభాషణంలో చెప్పారు.)
3. కథాశ్రవణం
సిద్ధివినాయకవ్రతకల్పం యొక్క చూడామణి ఏం చెప్తోంది అంటే వినాయక చవితి రోజు తప్పకుండా దోసపండు నైవేద్యం పెట్టాలి. దోసపండు నైవేద్యం పెట్టి ఏవి పెట్టకపోయినా అపచారం లేదు. మనం కాయగూరగా తినేది ఏదైతే వున్నదో , పండిపోయిన తరువాత లోపల గింజలను తనంతట తాను విడిచిపెట్టేసేది దోసపండు. ముచ్చిక నుండి తనంతటతాను తేలికగ విడిపోయేది దోసపండు. దోసపండు ముచ్చికలోనుంచి విడివడినట్లు, దోసపండు లోని గింజలు దోసపండులోనే ముద్దగా పడిపోయినట్లు, ఎంత త్వరగా జీర్ణం అవుతుందో అంత అజ్ఞానంలో నేను వున్నాను అని చెప్పటానికి,నేను మోక్షాన్ని పొందటానికి మధ్యలో వున్నటువంటి ప్రతిబంధకములన్నీ తనంతట తాను తొలగి, నేను ఈశ్వర నాదంలోప్రయాణం చేసే స్థితిని పొందాలని ప్రార్థించటానికి అంత మాటను నువ్వు చెప్పలేవేమోనని దోసపండుని నివేదన చేసి ప్రసాదంగా స్వీకరించమన్నారు.

**ముందస్తుగా అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు**

**సత్య ప్రమాణాల దేవుడు**

కాణిపాకం వరసిద్ధి వినాయకుడు సత్య ప్రమాణాల దేవుడు. స్వామివారి ఎదుట ఎవరైనా తప్పుడు ప్రమాణం చేస్తే.. వారిని స్వామియే శిక్షిస్తాడని విశ్వాసం. తాగుడు, జూదం వంటి వ్యసనాలకు బానిసలైన వారు స్వామి ఎదుట ప్రమాణం చేస్తే వాటికి దూరం అవుతారంటారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా కాణిపాకంలో శ్రీవరసిద్ధి వినాయకుని ఆలయం ఉంది. బాహుదా నది ఒడ్డున కాణిపాక వినాయకుడు అందరికి ఆరాధ్యుడుగా పూజలను అందుకుంటున్నాడు.

**స్థలపురాణం**

విహారపురి గ్రామస్థులైన ముగ్గురు గుడ్డి, మూగ, చెవిటి సోదరులు వ్యవసాయంతో జీవించేవారు. ఒక దశలో వారి గ్రామంలో కరవు సంభవించింది. తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. అటువంటి సమయంలో కరవును జయించాలని ముగ్గురు సోదరులూ సంకల్పించుకున్నారు. తమ పొలంలో ఉన్న ఏతం బావికి పూడిక తీయడం ప్రారంభించారు. అప్పుడు వారికి ఓ పెద్ద బండరాయి అడ్డుపడింది. దాన్ని తొలగించేందుకు ప్రయత్నించగా ఆ రాయి నుంచి రక్తం చిమ్మింది. ఆ రక్తం పైకి చిమ్మి ఒంటిమీద పడగానే.. ముగ్గురు సోదరులకూ వైకల్యాలు పోయాయి. వారిలో కొత్త జవసత్వాలు వచ్చాయి. పరుగు పరుగున గ్రామంలోకి వెళ్లి ఈ విచిత్రాన్ని వారు అందరికీ చెప్పారు. గ్రామస్థులంతా కలిసి ఆ బావిని పూర్తిగా తవ్వి పరిశీలించారు. బావిలో గణనాథుని రూపం కన్పించింది. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆ రోజున స్వామికి గ్రామస్థులు సమర్పించిన కొబ్బరికాయల నీరు 'కాణి' భూమి (కాణి అంటే ఎకరం పొలం అని అర్థం) మేర పారింది. అప్పటినుంచి విహారపురి గ్రామానికి 'కాణిపారకరమ్' అన్న పేరు వచ్చింది. కాలక్రమంలో అదే కాణిపాకంగా మారింది.

**21 పత్రాలతో పూజ.....**

**శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం**

ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోప శాన్తయే?
ఏ పూజ ప్రారంభించినా మొదట విఘ్నేశ్వరుడిని ఆరాధించడం ఆనవాయితి. ప్రతి దేవతా పూజకు ముందుగా గణపతిని పూజిస్తాం. ఈ రోజు వినాయక చవితి. వినాయకుడిని ఎన్ని రకాల పుష్పాలతో పూజించినా ఆయన పూజలో 21 పత్రాలు వుండాలి. ఈ రోజు ప్రత్యేకంగా అన్ని 21 పత్రాలతో పూజించడంలో ఎన్నో ఆరోగ్య సూత్రాలున్నాయి.

**పత్రి పూజ-ఆరోగ్య రహస్యాలు:**

శ్రావణం, భాద్రపదంలో వర్షాలు కురవడం వల్ల ప్రకృతి వచ్చగా కళకళలాడుతుంటుంది. ఈ సమయంలో లభించే పత్రాలను తుంచి, గణపతిని పూజించే సమయంలో తొమ్మిది రోజులు వాటిని తాకటం వల్ల, వాటి వాసన వల్ల ఆరోగ్యం చేకూరు తుందని అంటారు. కనుకనే ఇలాంటి విశేష సమయాల్లోనైనా చక్కగా అరటి, మోదుగ మొదలయిన ఆకుల్లో భోజనం చేయడం పరిపాటిగా మారింది. వినాయకుడికి సమర్పించవలసిన 21 పత్రాల గురించి తెలుసుకుందాం.

**మాచీ పత్రం:**

ఇది అన్ని ప్రాంతాల్లో లభిస్తుంది. కుష్టు, బొల్లి వ్యాధులను తగ్గించి, దాహాన్ని తీరుస్తుంది. ఆకులను కొద్దిసేపు కళ్లపై పెట్టుకుంటే కంటి దోషాలు తగ్గుతాయి.

**బృహతీపత్రం:**

దీనిని వాకుడాకు అంటారు. ఇందులో తెలుపు, నీలి రంగు వూలు పూసే ఆకులుంటాయి. కఫాన్ని, వాతాన్ని తగ్గిస్తుంది. దీని రసాన్ని చర్మ వ్యాధులకు ఉపయోగిస్తారు. ఆకలిని పెంచుతుంది.

**బిల్వ పత్రం:**

దీనికి మరో పేరు మారేడు. వరమేశ్వరునికి అత్యంత ప్రీతి పాత్రమైంది. దీని వసరు శరీరానికి రాసుకుని స్నానం చేస్తే దురద, గజ్జి వంటి రోగాలు తగ్గుతాయి.

**దూర్వాయుగ్మం:**

దూర్వాయుగ్మం అంటే గరికి, ఏది వున్నా లేకపోయినా గరిక లేకుండా వినాయకుడి పూజ పూర్తి కాదు. గరిక అంటే ఆయనకు అంత ప్రీతి. వినాయక చవితి రోజే కాకుండా ఎప్పుడైనా వినాయకునికి గరికతో పూజించవచ్చు. దత్తూర అనగా ఉమ్మెత్త మొక్క ఇది వర్షాకాలంలో మాత్రమే వస్తుంది. ఇందులో నల్ల ఉమ్మెత్త, తెల్ల ఉమ్మెత్త అని రెండు రకాలున్నాయి. ఎలుక కాటు విషాన్ని హరిస్తుంది. దీని ఆకులు, గింజలు, వేళ్లు అన్నిట్లోనూ ఔషధగుణాలున్నాయి.

**బదరీ పత్రం:**

రేగు అనగా రేగు చెట్టు. దీని ఆకులను పుండ్లకు కడితే త్వరగా తగ్గిపోతాయి. రేగు ఆకులను రోజుకు ఒకటి రెండు చొప్పున 20 రోజులు తింటే వీర్యవృద్ధి కలుగుతుంది. రేగుపళ్లు తింటే జీర్ణశక్తి పెరుగుతుంది. బదరీపత్రం వల్ల గాత్ర శుద్ధి జరుగుతుంది. ఎముకలకు బలం చేకూరుతుంది. తులసి మొక్కలేని హిందువుల ఇల్లు ఉండదు. తులసిని పూజిస్తే సర్వదేవతలను, అన్ని వేదాలను, అన్ని తీర్థాలను సేవించినట్లే. ఇందులో లక్ష్మి, కృష్ణ, రామ అని రకాలున్నాయి. లక్ష్మి, తులసి కలిసి వున్న మొక్కలను రోజూ పూజించడం మంచిది.

**మామిడి ఆకు:**

శుభకార్య సమయాల్లో మామిడి తోరణాలతో పని ప్రారంభిస్తాం. లేత మామిడి ఆకులను, లేతకాడలను నమిలితే నోటి పూతలు, చిగుళ్ల బాధలు తగ్గుతాయి. నోటి దుర్వాసన పోతుంది. మామిడికాయ రక్తదోషాన్ని హరిస్తుంది.

**గన్నేరు ఆకు:**

దీని ఆకులు కుష్టు, దురదను తగ్గిస్తాయి. గన్నేరు ఆకు పసరు తలలోని చుండ్రును నివాస్తుంది. దీని వేరు బెరడు మానని పుండ్లకు కట్టుగా కడతారు. ఇందులో తెల్లగన్నేరు, ఎర్ర గన్నేరు, బిళ్ల గన్నేరు రకాలున్నాయి. గన్నేరు పూలు సంవత్సరం పొడవునా పూస్తాయి.

# సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మెంబర్ గా కామ్రేడ్ నబి రసూల్ ఎంపిక



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మెంబర్ గా తుగ్గలి మండల పరిధిలోని గల రామలింగయ్య పల్లి గ్రామానికి చెందిన కామ్రేడ్ నబి రసూల్ ఎంపికయ్యారు.సిపిఐ పార్టీ రాష్ట్ర 28వ రాష్ట్ర మహాసభలలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కర్నూలు జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ పి.రామచంద్రయ్య ను,కర్నూలు జిల్లా సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,సిపిఐ జిల్లా నాయకులు కామ్రేడ్ నబిరసూల్ ను రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మెంబర్ గా, అదేవిధంగా కర్నూలు జిల్లా పార్టీ సహాయ కార్యదర్శిగా ఉన్నటువంటి కామ్రేడ్ లక్కీ లేనిన్ బాబును మరియు కామ్రేడ్స్ మున్నప్ప ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సిపిఐ పార్టీ పేర్లను ప్రకటించింది.సిపిఐ పార్టీ తరఫున ఎంపిక కాబడిన రాష్ట్ర పార్టీ నాయకులకు,జిల్లా పార్టీ నాయకులకు తుగ్గలి మండల సమితి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి సుల్తాను,సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ రోల్లపాడు వెంకటేశ్వర్లు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి సూరారెడ్డి, హనుమేష్,మహబూబ్ పీరా,మద్దిలేటి, వినోద్,నాగరాజు,బాబా,ఫక్రుద్దీన్,మా భాష,నరేంద్ర,చదువుల కాశి,టైలర్ నాగప్ప లు శుభాకాంక్షలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాచవరం పి హెచ్ సి లో మదర్ థెరిసా జయంతి వేడుకలు



**మాచవరం ఉదయం న్యూస్ ఆగస్టు 26 :**

పల్నాడు జిల్లా మండల కేంద్రమైన మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం మదర్ థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మదర్ థెరిసా జయంతి సందర్భంగా మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)లో ప్రత్యేక వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా. ప్రసాదరావు మరియు డా.అన్వేష్ ప్రధాన పాత్ర పోషించారు. వారి నాయకత్వంలో జరిగిన ఈ వేడుకల్లో మానసిక ఆరోగ్య నిపుణురాలు డా. పవిత్ర (సైకియాట్రీ విభాగం) కూడా పాల్గొని, మదర్ థెరిసా జీవితం, సేవలు మరియు మానవత్వ సందేశాల గురించి ప్రసంగించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా పిహెచ్సి స్టాఫ్ సి హెచ్ ఓ, ఎం పి హెచ్ ఈ ఓ, స్టాఫ్ నర్స్ లు, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. డాక్టర్. ప్రసాద రావు మరియు డాక్టర్. అన్వేష్ మదర్ థెరిసా ఆశయాలను సమాజంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ పవిత్ర మానసిక ఆరోగ్యం మరియు సేవా మనస్తత్వం మధ్య సంబంధాన్ని వివరించారు.

# కోడూరు గ్రామ పంచాయతీ వర్కర్స్ రెండు నెలల జీతాలు చెల్లించాలి!

**సిఐటియు డిమాండ్!!**

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరులో గ్రామపంచాయతీ కార్మికులకు జూన్ జూలై, రెండు నెలల జీతాలు తక్షణమే చెల్లించాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి, పి. జాన్ ప్రసాద్, డిమాండ్ చేశారు. 27 వినాయక చవితి పండుగ జరుగుతున్న, కార్మికుల పస్తులతో ఉండాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రోజువారి గడవని కార్మికులకు, కనీసం, నెలకు జీతం ఐదో తేదీ లోగా ఇవ్వాలని కోరారు. వారికి వచ్చే జీతం, సిఐటియు పోరాట ఫలితంగా, 13600 ఇస్తున్నారని, కొందరికి స్వచ్ఛభారత్ కార్మికులకు మాత్రం, 6000 నుంచి 10000 పెంచేయడం జరిగినదని. ఇద్దరు ఒకే పని చేస్తున్న, జీతాల్లో వ్యత్యాసం ఉందని, తక్షణం అందరికీ ఒకే వేతన ఇవ్వాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో, పంచాయతీలో, ఒకే రకమైన పనిచేస్తున్నారని, మున్సిపాలిటీకి ఇచ్చే వేతనాలే ఇవ్వాలన్నారు.తక్షణమే ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని కోరారు.

## ఆగస్టు 25 నుండి జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రఘురామిరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రఘురామిరెడ్డి,డాక్టర్ రాగినీ లు మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో నేత్రదానం పై విస్తృతంగా అవగాహన కలిగించాలని,ఒకరు ఇద్దరు అందులకు చూపునివ్వవచ్చని, మరణాంతరం కళ్ళు నశించకూడదని, మరణాంతరం కళ్లను దానం చేయాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నేత్రదానంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,ఆప్తాల్మిక్ ఆఫీసర్ హనుమంత రెడ్డి,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ,ల్యాబ్ టెక్నీషియన్ విజయ్,ఫార్మసిస్ట్ జ్యోతిబాయ్,ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

**రాయచోటి, ఆగస్టు 26: (ఉదయం ప్రతినిధి)**

వినాయక చవితి పండుగ సామాజిక సామరస్యానికి ప్రతీక అనిపండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా సంబంధిత అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన వినాయక చవితి పండుగను శాంతియుతంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకునేందుకు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లతో కలిసి శాంతియుత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సామాజిక సమగ్రతను ప్రతిబింబించే పండుగ అని, ప్రజలు సామరస్యంతో పాల్గొని సాంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (%ూూా%) విగ్రహాలు ఉపయోగించకుండా, మట్టి వినాయకులను ప్రోత్సహించాలని పండుగ నిర్వాహకులను కోరారు. నిమజ్జన ఘాట్ల వద్ద లైటింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు, రక్షణ బృందాలు వంటి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పండుగ రోజుల్లో నిరంతరం విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని, పారిశుధ్యం , మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, అలాగే ఫైర్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని, తదితర అంశాల్లో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయా సంబంధిత అధికారులను సూచించారు. పండుగ ఉత్సవాల్లో పాల్గొనే ప్రజలు సాంప్రదాయ విలువలను కాపాడుతూ, మిత వ్యయం పాటిస్తూ, ఇతర మతాల భావాలను గౌరవించేలా ప్రవర్తించేలా అవగాహన కల్పించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలని, కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ పండుగ సందర్భంలో శాంతి భద్రతలో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రాంతాలలో రాత్రిపూట కమిటీ సభ్యులు ఎవరినైనా వాలంటీర్లను నియమించుకోవాలని వారి జాబితాను సంబంధిత పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే నిమజ్జనం జరిగే రోజున వాహన డ్రైవర్ బ్రీత్ అనాలసిస్ చేయడం జరుగుతుందని తద్వారా ప్రమాదాలను జరగకుండా చూసేందుకు వీలవుతుందని తెలిపారు.సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బృందాలను నియమించి పహారాతో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తామన్నారు. ఈ శాంతియుత కమిటీ సమావేశం ద్వారా వినాయక చవితి పండుగను సుఖసంతోషాలతో, శాంతి సామరస్య వాతావరణంలో జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్లు,డిపిఓ, కాలుష్యం నియంత్రణ మండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పండుగ కమిటీ ప్రతినిధులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 530 ఉన్నత పాఠశాలలో ఇప్పటికీ 430 ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని త్వరితగతిన మిగతా స్కూల్స్ నందు పూర్తిస్థాయిలో ఈగల్ క్లబ్స్ త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రతినెల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డీఈఓ ను ఆదేశించారు. ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇంకా అవగాహన కార్యక్రమాలు పెంచాలని తెలిపారు. మందుల షాపుల యందు డాక్టర్ రాసిన చీటీలు లేకుండా మందులు ఇవ్వరాదని, తరచూ మందుల షాపులను తనిఖీలు చేయాలని డ్రగ్స్ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు.అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖ వారికి ఇప్పటికే 735 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఇంకా ఈ కార్యక్రమాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈగల్ టిం ద్వారా డ్రగ్స్ వద్దు బ్రో, అనే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.అలాగే కాలేజీలు మరియు స్కూల్లో పరిసర ప్రాంతాలలో 100 మీటర్ల లో ఎలాంటి సిగరెట్టు, పొగాకు తదితర వస్తువులను అమ్మకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 882 కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. అలాగే సిసి టీవీ,డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడం జరుగుతున్నదని తెలిపారు. ఇంకా అవగాహన కార్యక్రమాన్ని పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు.అనంతరం గంజాయి డ్రగ్స్ మధ్యలో చీకటిలో పడిపోకు,సామూహిక సంకల్పం సమాజ శ్రేయస్సు, జీవితం ఒక వరం దాన్ని మత్తులో నాశనం చేయవద్దు, గంజాయి డ్రగ్స్ రహిత సమాజం కోసం ముందడుగు, డ్రగ్స్ గంజాయి బానిసత్వం నుండి బయటకు రండి తదితరులు పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆవిష్కరించారు ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మసూదన్ రావు,రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఏఈఎస్ జోగేంద్ర, డి.ఎస్.పి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




మాదకద్రవ్యాల నివారణ పోస్టర్లను విడుదల చేస్తున్న జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్

# “న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఈ రోజు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జి. కబర్థి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు ఆత్మకూరు దగ్గర గల కొట్టాలచెరువు నందు నల్సా పథకములపై “న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు” నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ నల్సా( గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం, 2015,నల్సా (సంవాద్-అట్టడుగు వర్గాలకు చెందిన, బలహీన వర్గాలకు చెందిన సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం)పథకం, 2025, నల్సా (ఆశా-పిల్లల కోసం పిల్లల-స్నేహపూర్వక చట్టపరమైన సేవలు-బాల్య వివాహాలను




నిర్మూలించడం-2025 , నల్సా (జాగృతి - గ్రాస్ రూట్స్ సమాచారం మరియు పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025 లను వివరించారు.ఉచిత న్యాయ సహాయము, విద్యాహక్కు, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ - 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను తెలియజేశారు.

**స్టాల్స్ ఏర్పాటు:**

గౌరవ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారు, గ్రామీణ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఐటిడిఏ వారు,డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు, వైద్య ఆరోగ్యశాఖ వారు, కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వారు స్టాల్స్ లను ఏర్పాటు చేయడం జరిగినది. స్టాల్ ల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగినది.

**ఈ కార్యక్రమం లో**

శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట శివప్రసాద్, ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి, నంద్యాల డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ, నంద్యాల సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ చింతామణి డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఆత్మకూరు ఎంపీడీవో స

రత్న రాధిక, ఆత్మకూర్ టౌన్ సిఐ రాము, రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ఆఫీసర్ స్వప్నప్రియ, ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఓ సూర్యకుమారి, కొట్టాల చెరువు సర్పంచ్ నాగలక్ష్మి ,పురోహితులు పాస్టర్లు, కాజీలు మరియు వెలుగు,ఆశ వర్కర్లు సచివాలయం మహిళా పోలీసులు, ప్యారా లీగల్ వాలంటీర్లు శీలం శేషు, పి. రమేష్, పి. చెన్న కేశవులు, టీ. బాలరాముడు, కొండయ్య మరియు గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

# నారాయణరావు పేట మండల కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

నారాయణరావు పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి మెడికల్ ఆఫీసర్ బాపు రెడ్డి లీవ్ లో ఉన్నట్లు తెలపగా డి ఎం అండ్ ఎచ్ ఓ తో ఫోన్ మాట్లాడి తెలుసుకున్నారు. ఇతర సిబ్బంది అయిన సునీత చింతమడక లో, పాండు రంగ చారీ చిన్నగుండ వెల్లిలో గ్రామంలో, సుధారాణి సూపర్ వైజర్ లు ఫీల్డ్ వెళ్ళారని తెలిపితే వీడియో కాల్ చేసి ఉదయం 10.30 కావస్తున్న ఇంకను వెళ్తున్నామని తెలిపితే ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి వెళ్లకుండా నిర్లక్ష్యం వహించినందుకు అటెండర్ రిజిస్టర్లు ఆబ్సెంట్ వేసి ఈ నెల వేతనం లో ఈ రోజు జీతం కట్ చెయ్యాలని డిఎంఅండ్ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఓపి రిజిస్టరు రాయడం లో సూచనలు చేశారు. ఏంపిడిఓ తరుచు పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు. జనాలకు వైద్య సేవలు



అందివ్వడమే తమరి యొక్క ముఖ్యమైన వీధి అని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. టెస్టుల వివరాలను అరా తీసారు. జ్వరం వలన అసువత్రికి వచ్చిన వారితో మాట్లాడుతూ పిల్లలకు కాచి చాలార్చిన నీటినే తాగించాలని తల్లిదండ్రులకు సూచించారు.మండల కేంద్రంలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమంన్నీ జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంట్లో చెత్త చెదారం, ఇంట్లో, బయట ప్లాస్టిక్ వస్తువులు, టైర్లు, అవసరం లేని సామాగ్రిని తీసేయాలని నీటి నిల్వలు ఉండకుండా అధికారులు తెలిపిన సూచనలు ప్రతి ఇంటి సభ్యులు పాటించాలని ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం లో డ్రై డే నిర్వహించాలని ప్రతి ఇంటికి అవగాహన కల్పించి ప్రజల్లో అవేర్నెస్ తేవాలని అలాగే సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ప్రజలను అప్రమత్తంగా ఉంచడం కోసం డ్రైడే గురించి చాటింపు వేయాలని ఏంపిడిఓ ను ఆదేశించారు.
మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో 68 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 48 గ్రౌండ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన బిట్లా వజ్రవ్వ, బిట్లా కవిత, జనగాం స్వరూప ఇంటి నిర్మాణాలను పరిశీలించి ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని, అధికారులు వచ్చి ఫోటో క్యాప్చర్ చేయగానే అతి త్వరలో నిధులు మీ అకౌంట్లో జమవుతాయని లబ్ధిదారులకు తెలిపారు. లబ్ధిదారులకు బ్యాంకింగ్ ప్రక్రియలు ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా కేవైసీ ప్రక్రియను పూర్తి చేయించాలని, మిగతా ఇల్లు సైతం గ్రౌండింగ్ చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# వెనుకబడిన రాయలసీమలో వలసల నివారణకు కడప ప్రభుత్వరంగ ఉక్కు ఏర్పాటే ఏకైక మార్గం.

**సోలార్,సిమెంటు, సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుకుంటే పరిశ్రమలు ముట్టడిస్తాం.**

**డి వై ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడపలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా డివైఎఫ్ఐ పోరాటాలు ఉధృతం చేస్తామని, వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతంలో వలసలు నివారణకు కడప ఉక్కు పరిశ్రమ ఏకైక మార్గం అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు.మంగళవారం జిల్లా కమిటీ సమావేశం బద్వేలు లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ ఇప్పటికే వెనుకబడిన రాయలసీమలో కరువు వలసలతో ఉపాధి పరిశ్రమలు లేక యువత వలసలు పోతున్నారని అన్నారు. వలసలు,ఆత్మహత్యల నివారణకు కడప ఉక్కు లాంటి భారీ పరిశ్రమ అవసరం అన్నారు.కేంద్రం ఎందుకు కడప ఉక్కు పై నోరు మెదపడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని అన్నారు.జరిగిన పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కు పైన ఎంపీ లు మాట్లాడకపోవడం దారుణం అన్నారు.కడప ఉక్కు పై రాష్ట్ర స్థాయి ఉద్యమాలు చేపడతామని అన్నారు.అలాగే జిల్లా లో సిమెంటు,సోలార్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని కానీ స్థానిక యువతకు అందులో ఉద్యోగాలు లేవన్నారు.ఇక్కడి భూమి తీసుకొని,ఇక్కడి వనరులు వాడుకొని ఇక్కడ లాభాలు సంపాదించి స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం అన్నారు.స్థానిక పరిశ్రమలో యువతకు ఉద్యోగాలు ఇవ్వకుంటే పరిశ్రమలు ముట్టడిస్తామని అన్నారు.

%ణ్ఖీ×% జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ నిర్వాసిత యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.తెలుగుగంగ, సోమేశుల,గండికోట నిర్వాసిత ప్రజల వద్ద భూములు కోల్పోతే యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని అన్నారు.యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని,జిల్లా ప్రజాప్రతినిధులను డిమాండ్ చేస్తున్నామని అన్నారు .కడప ఉక్కు కోసం భవిష్యత్ లో జరిగే పోరాటాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నర్సింహులు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె ఆదిల్ జిల్లా కమిటీ సభ్యులు విజయ్ విశ్వనాథ్ సురేంద్ర మస్తాన్ షరీఫ్ ఫాతిమా యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు అనాలోచిత ఆలోచనలు మానుకోవాలి లిబారసా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్. నల్లచెరువుకి రెండు వైపుల మెయిన్ గేట్ల నిర్మాణం వద్దు..

**ఉదయ్ న్యూస్ వనపర్తి**



ప్రజావాణిలో వనపర్తి జిల్లా కలెక్టర్ గారికి వినతి.వనపర్తి పట్టణ మున్సిపల్ అధికారులు నల్లచెరువుపై వాహనాల రాకపోకలు జరగకుండా రెండు వైపుల రోడ్డుకు అడ్డంగా గేట్ల నిర్మాణం చెయ్యడానికి టెండర్లను పిలిచి,అట్టి పనిని వారు ప్రారంభించడం జరిగింది.ఈ మెయిన్ గేట్లు లేకుంటేనే ట్యాంక్ బండ్ ఎంతో శోభాయమానంగా ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటీ శ్రీధర్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు ట్యాంక్ బండ్ కట్టను వెడల్పు చేసి, సుందరీకరణ చేసి, భారీ వాహనాలు వెళ్ళడానికి సిసి డబల్ రోడ్డుని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాయంలో వేయడం జరిగింది. దీనితో వనపర్తి పట్టణంలోని భారి ట్రాఫిక్ రద్దీ రిత్యా గోపాల్పేట్ - ఘణపురం వెళ్ళే రోడ్డుకు బైపాస్లో వెళ్ళడానికి ఇట్టి రోడ్డును డిజైన్ చేసి గత ప్రభుత్వం హాయంలో ఏర్పాటు చేయడం జరిగినది. కాని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఇట్టి రోడ్ పై భారి వాహనాలు వెళ్ళరాదంటూ నల్ల చెరువు 'ట్యాంకుబండ్ రోడ్డుకు అడ్డంగా గేట్లు ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచి మరమత్తుకు భూమి పూజ చేసినారు. దానితో వనపర్తి పట్టణంలో నల్ల చెరువుపై దారికి అడ్డంగా నిర్మించతలపెట్టిన గేట్ల నిర్మాణం జరగకుండా చూసి,అట్టి చర్యలను రద్దు చేసి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి పట్టణ బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు నాగన్న యాదవ్, కంచె రవి,ఉంగ్లం తిరుమల్, హేమంత్ ముదిరాజ్, అవిశెట్టి భాగ్యరాజ్,
జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, జానంపేట శీను, తోట శీను, లక్ష్మన్ గౌడ్ పాల్గొన్నారు.

## హాస్పిటల్‌కు మదర్ థెరిసా పేరు పెట్టడం గొప్ప ఆలోచన

**హాస్పటల్లో మదర్ థెరిసా జయంతి వేడుకలుముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరవింద బాబు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 26:**




స్థానిక మదర్ థెరిసా హాస్పిటల్‌లో జరిగిన మదర్ థెరిసా జయంతి వేడుకల్లో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే స్వతహాగా డాక్టర్ కాబట్టి హాస్పటల్ కి వచ్చిన చిన్నారులకు వైద్యం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, మదర్ థెరిసా చేసిన అపూర్వ సేవలను కొనియాడారు. హాస్పిటల్‌కు ఆమె పేరు పెట్టడం గొప్ప ఆలోచన అని, ఈ నిర్ణయం పట్ల హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు, నాయకులు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియాను పంపిణీ చేసిన అధికారులు




**నానో యూరియా వినియోగాన్ని రైతులు అలవర్చుకోవాలి.**

**తహసిల్దార్ రవి,మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ యాదవ్.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం యందు తుగ్గలి తహసిల్దార్ రవి,తుగ్గలి ఎస్సై బాల నరసింహులు,మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ యాదవ్ లు మంగళవారం రోజున రైతులకు యూరియా,నానో యూరియా ఎరువులను పంపిణీ చేశారు.ఈ యూరియా పంపిణీ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ అవసరం ఉన్న రైతులు మాత్రమే యూరియాను తీసుకోవాలని వారు తెలియజేశారు. అదేవిధంగా శాస్త్రవేత్తలు పరీక్షించి రైతుల కోసం ప్రవేశపెట్టిన నానో యూరియాను రైతులు వినియోగించాలని వారు తెలియజేశారు.నానో యూరియా మంచి ఫలితాన్ని ఇస్తుందని వారు తెలియజేశారు. అనంతరం ఏ ఓ సురేష్ బాబు మాట్లాడుతూ ఇప్పటివరకు తుగ్గలి మండలానికి 200 టన్నుల యూరియా రావడం జరిగిందని ఆయన తెలియజేశారు.పొలాలలో వర్షం నీళ్ళు వెళ్ళిపోయిన తర్వాత వ్యవసాయ అధికారులు తెలియజేసిన యాజమాన్య పద్ధతులను పాటించాలని ఆయన తెలియజేశారు.ఇప్పటివరకు 22,000 ఎకరాలలో పంట నమోదు కార్యక్రమం పూర్తయిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నవీద్ పటేల్, ఏఈఓ లు లక్ష్మీనారాయణ,బాల సరస్వతి,ఎంపీఈఓ స్రవంతి,వీఏఏ సూర్యప్రకాశ్ రెడ్డి,తుగ్గలి పోలీసు సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే విజయమ్మను కలిసిన బద్వేల్ సిఐ,లు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన లింగప్ప రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్య ఆదివారం ఉదయం టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ను వారి స్వగృహంలో పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు

## తెలుగుదేశం పార్టీలో చేరిన 20 వైసీపీ కుటుంబాలు


**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం లోని అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీకి చెందిన వైసీపీ ఎంపీటీసీ చిన్న ,వార్డు మెంబర్ జయన్న మలినేనిపట్నం కాలనీకి చెందిన మరో 20 కుటుంబాలు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో పనిచేయాలని రితేష్ రెడ్డి ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. రితేష్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న బద్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు నాయకత్వం అవసరమని అవినీతి అక్రమాల వైసిపి పార్టీలో కొనసాగుతున్న నిజాయితీపరులైన కార్యకర్తలను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నానని నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించే వారందరూ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా టీటీడీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**




తిరుపతిలోని మాహతి ఆడిటోరియంలో టీటీడీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఆర్. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో 87వ వార్షిక నివేదిక సమర్పించబడింది. ఆర్థిక సంవత్సరం 2024-2025 ఆడిట్ రిపోర్టును ఆమోదించి, సొసైటీ సాధించిన నికర లాభం రూ. 8.66 కోట్లలో నుంచి సభ్యుల పెట్టుబడిపై 15.5% డివిడెండ్‌గా రూ. 4.33 కోట్లు చెల్లించాలని నిర్ణయించారు. సమావేశంలో, గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న టైమ్ స్కేల్ ఉద్యోగి సర్వీస్‌ను క్రమబద్ధీకరించడానికి, అలాగే సభ్యులకు దీపావళి కానుకగా రూ. 500 గిఫ్ట్‌లు ఇవ్వడానికి ఆమోదం తెలిపారు. మరణించిన సభ్యుల ఇన్సూరెన్స్ మొత్తాన్ని రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షలకు పెంచాలని నిర్ణయించారు. గతంలో జరిగిన నియామకాలపై తగిన చర్యలు తీసుకోవాలని, జనరల్ బాడీ అనుమతి లేకుండా చెల్లించిన రూ. 10 లక్షలను రికవరీ చేయాలని తీర్మానించారు. బ్యాంక్ కార్యకలాపాలను పటిష్టం చేయడానికి మరియు అవకతవకలను నివారించడానికి ఒక "సూపర్ వైసరీ కౌన్సిల్" ఏర్పాటు చేయాలని, అలాగే రిటైర్డ్ ఏఈఓ/ ఏఏఓ లేదా సూపరింటెండెంట్ స్థాయి అధికారిని అడిషనల్ ఛార్జ్‌తో నియమించాలని నిర్ణయించారు. ఎస్వీఐఎంఎస్ ఉద్యోగులకు ఇచ్చిన సభ్యత్వంలో ఉన్న చట్టపరమైన లోపాలను సవరించి, సహకార శాఖ ఆమోదం కొరకు పంపాలని ఆమోదించబడింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కోశాధికారి, డైరెక్టర్లు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## నరసరావుపేట లో మదర్ థెరిసా జయంతి వేడుకలు

**ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**



**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 26 :**

సేవకు ప్రతిరూపంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత సెయింట్ మదర్ థెరిసా జయంతి వేడుకలు పల్నాడు రోడ్డులో గల విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై, మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మానవ సేవలకు చిహ్నంగా నిలిచిన మదర్ థెరిసా జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సేవా సంస్థల ప్రతినిధులు, రాజకీయ వర్గాల నుంచి విస్తృత మందం పాల్గొన్నారు. మదర్ థెరిసా తన జీవితకాలంలో 1979లో నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు, మరియు 2016లో భారత రత్న గౌరవాన్ని పొందారు. ఆమె స్థాపించిన మిషనరీస్ ఆఫ్ చారిటీ సంస్థ ద్వారా లక్షలాది మంది నిరుపేదలు, రోగులు, అనాథలకు సేవలందించారు. ఆమె సేవలు ప్రపంచవ్యాప్తంగా 123కి పైగా దేశాల్లో విస్తరించాయి, మరియు ఆమె ద్వారా 4 వేలకి పైగా మిషనరీలు పనిచేస్తున్నాయి అన్నారు. మదర్ థెరిసా చేసిన మానవతా సేవలను స్మరించుకోవడం సమాజానికి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. మదర్ థెరిసా, మానవ సేవే మాధవ సేవ అనే సూత్రాన్ని పాటించి, నిస్సహాయులకు, నిరుపేదలకు ప్రేమామృతాన్ని పంచారు. ఆమె జీవితం మనకు సేవా భావాన్ని చాటుకుంటుంది. మన ప్రాంతంలోని ప్రజలు ఆమె సేవా ఆదర్శాన్ని అనుసరించి, స్థానిక సమస్యల పరిష్కారంలో ముందుండాలి అని ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# త్వరలో ఆ పని కూడా చేయబోతున్నాం..

## హైడ్రా కమిషనర్ కీలక కామెంట్స్

హైదరాబాద్: చెరువుల వద్ద కలుషిత నీటితో పండిన ఆహారంలో క్యాన్సర్ కారకాలు ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందని.. త్వరలో ప్లాస్టిక్ నిషేధం అమలు చేయబడుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. నగరంలో వాతావరణ మార్పులను అంచనా వేయడానికి మరిన్ని వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

హైదరాబాద్ నగరంలోని చెరువుల వద్ద ఉన్న బోరు బావుల నీటిలో పాదరసం, కాడ్మియం వంటి హానికర రసాయనాలు ఉన్నాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీటితో పండిస్తున్న ఆహార ధాన్యాలలో క్యాన్సర్ కారకాలు ఉన్నాయని జాతీయ పోషకాహార సంస్థ గుర్తించిందని ఆయన తెలిపారు. శనివారం బషీర్‌బాగ్‌లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

భవిష్యత్తు తరాలకు వందేళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేందుకు హైడ్రా సంస్థ కృషి చేస్తోందని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్పష్టమైన వైఖరి ఉందని చెప్పారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయబోతున్నామని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా ఏర్పాటైన తొలి రెండు నెలల్లో చేపట్టిన కూల్చివేతల విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయని రంగనాథ్ అంగీకరించారు. భూ యజమానులకు మాత్రమే నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టామన్నారు. దీనివల్ల అద్దెకు ఉంటున్న వారు నష్టపోయారని తెలిపారు. ప్రస్తుతం అద్దెదారులకు కూడా నోటీసులు ఇచ్చి, ఖాళీ చేసేందుకు తగిన సమయం ఇస్తున్నామని హైడ్రా కమిషనర్ వివరించారు.

హైదరాబాద్ నగరంలో వాతావరణ మార్పులు వేగంగా జరుగుతున్నాయని, వాతావరణ అంచనాల్లో కచ్చితత్వం పెరగాలంటే మరిన్ని ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అమీర్‌పేటలోని అంబేద్కర్‌నగర్ బస్తీలో ముంపు సమస్యను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పాతబస్తీలోని సల్కం చెరువులో నిర్మించిన ఫాతిమా కాలేజీ అయినా, మేడ్చల్ జిల్లాలోని మల్లారెడ్డి కాలేజీ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాలేజీలైనా హైడ్రాకు సమానమేనని, ఎఫ్టీఎల్ (పూర్తి ట్యాంకు స్థాయి) నిబంధనలు అందరికీ ఒకేలా వర్తిస్తాయని చెప్పారు. నాలాల హద్దులను శాస్త్రీయ పద్ధతిలో నిర్ధారించి, వాటికి నోటిఫికేషన్ కూడా ఇస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.




# నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు

### పోక్సో కేసులో దోషికి 51 ఏళ్ల జైలు శిక్ష!

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్**

పోక్సో కేసులో నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దోషికి 51 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధించింది. అంతేకాదు 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది.నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. క్రైమ్ నం.242/2021, తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సీ, నం.94/2022)లో,తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు.అత్యాచారానికి 20 సంవత్సరాల కారాగార శిక్ష, ఫోక్సో చట్టం కింద మరో 20 సంవత్సరాల కారాగార శిక్ష, ఎస్సీ, ఎస్టి సంబంధిత సెక్షన్, చట్టం కింద 10 సంవత్సరాల కారాగార శిక్షను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.వీటితో పాటు.. ఐపీసీ సెక్షన్ 506 కింద ఒక సంవత్సరం కారాగార శిక్షను కూడా విధించారు. బాధితురాలు, 16 ఏళ్ల బాలిక ఎస్టి కమ్యూనిటీకి చెందిన అమ్మాయి నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



ఎమ్మెల్యే యరపతినేని, కన్నా నాగరాజు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 26 :**

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సిఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ యువనాయకులు గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు చేతుల మీదుగా కూడా కొన్ని చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో ఈ ప్రభుత్వంలో వివిధ హెూదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్‌కు దగ్గర్లో.. రూ.300 కోట్ల విలువైన భూమి స్వాధీనం..

హైదరాబాద్: ఎయిర్‌పోర్ట్‌కు దగ్గర్లో భూముల ధరలు ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అప్పటి వరకు ఎలాంటి డిమాండ్ లేకుండా ఉన్న భూములకు ఊహించని విధంగా ధరలు పలుకుతుంటాయి. పట్టా భూములు ఉన్నవారికి పండగే కానీ.. ప్రభుత్వ భూమిని కూడా మన భూమే అని చూపించుకునే వాళ్లను ఏమనాలి..? ఇక్కడ అదే జరిగింది. ఎసైన్డ్ భూములను తమ ప్రముఖ సంస్థ వెంచర్లో కలిపేసుకుంది. ఈ ఘటన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపం లోని మంఖా రెవెన్యూ పరిధిలో చోటు చేసుకుంది. ఎసైన్డ్ భూముల కబ్జా అనేది తెలంగాణలో ఒక పెద్ద సమస్యగా మారింది. దొరికితే దొంగ.. లేకపోతే దొర అన్న చందంలో ఈ వ్యవహారం సాగుతోంది. ఎయిర్‌పోర్టులు, పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములకు ఒక్కసారిగా విలువ పెరగడంతో అక్రమార్కుల కన్ను వాటిపై పడింది. తాజాగా శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని మంఖాల్ రెవెన్యూ పరిధిలో జరిగిన ఒక సంఘటన దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు సంయుక్తంగా చేపట్టిన చర్యలతో.. సుమారు రూ. 300 కోట్ల విలువైన 24.12 ఎకరాల ఎసైన్డ్ భూములను కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. మంఖాల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 68, 70, 71, 73, 85, 86లలో ఉన్న ప్రభుత్వ భూములను వర్టెక్స్ కేఎల్లార్ డెవలపర్స్ అనే సంస్థ తమ వెంచర్ లోకి కలుపుకుంది. దీనిపై సమాచారం అందుకున్న అధికారులు అప్రమత్తమయ్యారు. కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఏడీ శ్రీనివాస్, డీఐ కృష్ణయ్య వంటి అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆ భూములను గుర్తించి.. వాటికి హద్దులు ఏర్పాటు చేశారు. ఇలాంటి కబ్జాలు శంషాబాద్ ప్రాంతానికే పరిమితం కాలేదు. గతంలో కూడా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు జరిగాయి. నగర శివార్లలో, గ్రామీణ ప్రాంతాల్లో సైతం నిరుపేదలకు పంపిణీ చేసిన భూములను పెద్ద సంస్థలు, లేదా రాజకీయ పలుకుబడి ఉన్నవారు ఆక్రమించుకున్నట్లు అనేక కేసులు నమోదయ్యాయి. ఎసైన్డ్ భూములను పేదలకు వ్యవసాయం, జీవనోపాధి కోసం ప్రభుత్వం కేటాయిస్తుంది. అయితే.. కొన్ని సందర్భాల్లో ఈ భూముల రికార్డులు సరిగా లేకపోవడం, లేదా స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమార్కులు వీటిని సులభంగా కబ్జా చేస్తున్నారు. కబ్జా అయిన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం అనేది ఒక సవాలుగా మారింది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ధరణి పోర్టల్ ద్వారా భూముల రికార్డులను పారదర్శకంగా చేయడానికి ప్రయత్నించినా, కొన్ని లోపాలు ఇంకా మిగిలి ఉన్నాయి. ప్రభుత్వ భూముల ను రక్షించాల్సిన బాధ్యత అధికారులదే. ఒకవేళ అధికారులే అక్రమార్కులతో చేతులు కలిపితే, ఈ సమస్య మరింత జటిలం అవుతుంది.

## వాతావరణశాఖ కీలక అప్డేట్

తెలంగాణ: నేడు మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం మాత్రమే పలు జిల్లాల్లో వరుణుడు బ్రేక్ ఇచ్చాడు. అయితే రాష్ట్రానికి మరోసారి వర్షం ముప్పు పొంచి ఉందని వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాల్లో ఆగస్టు 25న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేశారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అధికారులు వెల్లడిం చారు. నేటి వాతావరణ పరిస్థితి విషయానికొస్తే.. మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. ఆయా జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడి న తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఇప్పటికే ఎగువ రాష్ట్రా ల్లో భారీవర్షాల కారణంగా కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహం పెరుగుతోంది.

# గర్భవతైన భార్యను చంపి.. రంపంతో ముక్కలు ముక్కలుగా చేసి..!

హైదరాబాద్: హైదరాబాద్ కూకట్‌పల్లిలో క్రికెట్ బ్యాట్ కోసం ఏ 15 ఏళ్ల బాలుడు పదేళ్ల సహస్ర అనే అమ్మాయిని కిరాతకంగా హతమార్చిన సంగతి తెలిసిందే. బాలిక ఇంట్లోకి ప్రవేశించిన నిందితుడు.. బ్యాట్‌ను దొంగిలించే క్రమంలో అడ్డొచ్చిన సహస్రను వెంట తెచ్చుకున్న కత్తితో పొడిచాడు. అత్యంత కిరాతకంగా 20 సార్లు కత్తితో పొడిచి హతమార్చాడు. ఒళ్లు గగుర్పాటుకు గురిచేసే ఆ ఘటన మరవక ముందే నగరంలో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. గర్భవతమైన భార్యను ఓ భర్త కిరాతకంగా హతమార్చాడు. భార్యను చంపి శరీరారాన్ని ముక్కలు ముక్కలుగా రంపంతో కట్ చేశాడు. ఈ దారుణం మేడ్చల్ జిల్లా మేడిపల్లి పరిధి బాలాజీహిల్స్‌లో చోటు చేసుకుంది. ఇంట్లో నుంచి రంపం మిషన్ సౌండ్ గమనించిన పొరుగింటి వాళ్లు.. అనుమానంతో చూడగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది.



వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన మహేందర్ రెడ్డి, స్వాతి ప్రేమించుకొని పెళ్లి చేసుకున్నారు. వీరు బోడుప్పల్‌లో కాపురం ఉంటున్నారు. ప్రస్తుతం స్వాతి గర్భవతి. అయితే, మహేందర్ రెడ్డి తన భార్యను దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికాడు. రంపంతో దారుణంగా శరీరాన్ని కట్ చేశాడు. అనంతరం శరీర భాగాలను కవర్లలో ప్యాక్ చేసి బయట పడేయడానికి సిద్ధమయ్యాడు. ఆ సమయంలో గది నుంచి వింత శబ్దాలు రావడంతో పక్కింటి వారు అనుమానించి లోపలికి వెళ్లి చూశారు. దీంతో ఈ ఘోరం బయటపడింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడు మహేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో కేవలం స్వాతి ఛాతీ భాగాన్ని మాత్రమే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల, చేతులు, కాళ్లు, భుజాలు వంటి ఇతర శరీర భాగాలను నిందితుడు వేర్వేరు ప్రాంతాల్లో పడేసినట్లు తెలుస్తోంది. వాటిని కనుగొనడానికి పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. స్వాతి, మహేందర్ గతంలో ఇదే ఇంట్లో పది నెలల పాటు అద్దెకు ఉన్నారని స్థానికులు తెలిపారు. తిరిగి 25 రోజుల క్రితమే మళ్లీ ఇక్కడికి వచ్చారని వెల్లడించారు. కాగా, ఈ హత్యకు గల కారణాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు లేదా అక్రమ సంబంధాలు వంటివి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించగా.. విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.



# మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వద్దు.. కామారెడ్డిలో మహిళల ధర్నా

తెలంగాణ: ప్రభుత్వం అందిస్తున్న 'మహాలక్ష్మి' పథకం కామారెడ్డిలో వివాదానికి దారితీసింది. ఉచిత ప్రయాణాలతో బస్సుల్లో రద్దీ పెరిగి, ఆర్టీసీ సిబ్బంది నుండి అవమానాలు ఎదురవుతున్నాయని మహిళలు ధర్నా చేశారు. ఈ పథకాన్ని రద్దు చేసి, ఎన్నికల హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు, ముఖ్యంగా ఆర్థిక సహాయం మరియు ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ 'మహాలక్ష్మి' పథకం ఇప్పుడు కొత్త వివాదానికి కారణమవుతోంది. ఈ పథకం వల్ల తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆరోపిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదుట మహిళలు వినూత్నంగా ధర్నా చేశారు. ఈ పథకాన్ని ఎత్తివేసి.. ఎన్నికల్లో ఇచ్చిన మిగతా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత ప్రయాణం వల్ల బస్సుల్లో విపరీతమైన రద్దీ పెరిగిందని, నిలబడటానికి కూడా స్థలం లేకుండా పోయిందని వారు వాపోయారు. అయితే వారి ప్రధాన సమస్య రద్దీ మాత్రమే కాదు. ఈ పథకం వల్ల తాము ఆర్టీసీ సిబ్బంది నుంచి ఎదుర్కొంటున్న అగౌరవంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'ఉచిత ప్రయాణం చేస్తున్నామన్న చులకన భావంతో కండక్టర్లు మమ్మల్ని నీచంగా చూస్తున్నారు. ఆడవాళ్లమనే మర్యాద కూడా లేకుండా అమర్యాదగా మాట్లాడుతున్నారు' అని ఒక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎక్కడ కావాలంటే అక్కడ బస్సులు ఆపి ఎక్కించుకునేవారని, ఇప్పుడు మహిళలు కనిపిస్తే డ్రైవర్లు బస్సులను ఆపకుండా దూసుకుపోతున్నారని వారు ఆరోపించారు. డ్రైవర్లు తమను దుర్భాషలాడుతున్నారని, ఇది మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నారు.

ఈ పథకం వల్ల మహిళల మధ్య కూడా విభేదాలు పెరుగుతున్నాయని ధర్నాలో పాల్గొన్న మహిళలు తెలిపారు. బస్సులో సీటు కోసం, ఎక్కడానికి, దిగడానికి జరిగే తోపులాటల్లో మహిళలకు మహిళలే శత్రువులుగా మారి దాడులు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకం తమకు ప్రయాణ సౌలభ్యం కల్పించకపోగా.. ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని అంటున్నారు. ఫ్రీ బస్సు పథకానికి బదులుగా, ఎన్నికల్లో ఇచ్చిన ఇతర హామీలను ప్రభుత్వం అమలు చేయాలని వారు కోరారు. ముఖ్యంగా ప్రతి కుటుంబానికి రూ. 2500 ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేస్తే తమకు మరింత ప్రయోజనం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వం ఈ సమస్యలపై తక్షణమే స్పందించి మహిళలకు గౌరవప్రదమైన ప్రయాణాన్ని కల్పించాలని లేదా ఈ పథకాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా వల్ల కామారెడ్డిలో కొంత సమయం ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. సాధారణంగా ఫ్రీ బస్సు పథకాన్ని స్వాగతిస్తున్న మహిళలకు భిన్నంగా కామారెడ్డి మహిళల ఆవేదన అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

### 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం..

# ఆటోలో తీసుకెళ్లి..

తెలంగాణ: ఎన్ని చట్టాలు తెచ్చిన ఒక ఆడపిల్లకు ఇంకా రక్షణ లేకుండా పోతోంది. ఒంటరిగా బయట కనపడితే చాలు కామాంధులు రెచ్చిపోయి ప్రవర్తిస్తున్నారు. అత్యాచారాలు, హత్యలు ఇలా వరుస ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. తెలంగాణలో కూకట్‌పల్లి సహస్ర హత్య కేసు మరువకముందే.. భద్రాచలంలో మరో ఘటన చోటు చేసుకుంది. ఇక్కడ ఒక బాలికను ఆటోలో తీసుకెళ్లి.. సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసు విషాదం ఇంకా మనసుల్లో నుంచి ఇంకా బయటకు పోలేదు. ఆ బాధను మర్చిపోక ముందే.. మరో దారుణం జరిగింది. భద్రాచలం ఏజెన్సీలో జరిగిన ఈ ఘటన మానవత్వాన్ని మళ్ళీ ప్రశ్నిస్తోంది. 17 ఏళ్ల ఆదివాసీ బాలికపై జరిగిన ఈ సామూహిక అత్యాచారం ఘటన, సమాజంలో మహిళలకు భద్రత లేదనే చేదు నిజాన్ని మరోసారి రుజువు చేసింది. ఒక అభం శుభం తెలియని బాలిక తన బంధువుల ఇంటికి వెళ్లాలనే ఆశతో బయలుదేరింది. ఆ ప్రయాణమే ఆమె జీవితాన్ని నరకం చేసింది.

**మానవత్వం మరచిన మృగాళ్లు..**

శనివారం సాయంత్రం, చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ఆ బాలిక చర్ల మండల కేంద్రానికి చేరుకుంది. అక్కడి నుంచి వాజేడు వెళ్లడానికి ఒక ఆటో ఎక్కింది. ఆటో డ్రైవర్లు మనుషులుగా కాకుండా మృగాలుగా మారారు. ఆమెకు మత్తు కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి, అపస్మారక స్థితిలోకి వెళ్ళిన తర్వాత ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దారుణం గురించి తెలిసిన తర్వాత.. స్థానికులు వెంటనే ఆమెను ఒక సంరక్షణ కేంద్రానికి తరలించి మానవత్వం చాటారు. ఆ బాలిక శరీరంపై పంటి గాట్లు, గాయాలు చూసి పోలీసులు కూడా చలించిపోయారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఎస్పీ రోహిత్ రాజు.. చర్ల, దుమ్ముగూడెం, పాల్వంచ స్టేషన్ల నుంచి పోలీసు బృందా లను రంగంలోకి దించారు. నిందితులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

అత్యాచారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. అయితే... ఎన్ని చట్టాలు ఉన్నా, ఎంత కఠిన శిక్షలు విధించినా, ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయనే ప్రశ్న ప్రజలను వేధిస్తోంది. ఒక ఆడపిల్ల ఒంటరిగా బయటకు వెళ్ళాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. నిందితులకు కఠిన శిక్ష పడితేనే.. ఇలాంటి నేరాలను కొంతవ రకైనా అరికట్టవచ్చని ప్రజలు కోరుకుంటున్నారు. భద్రా చలం ఘటన సమాజంలోని ఇంకా లోపాలను సూచిస్తుంది.

మహిళలపై గౌరవం లేకపోవ డం, ఇటువంటి నేరాలకు కఠిన శిక్షలు తక్కువగా ఉన్నాయనే భావన ఇలాంటి నేరాలకు దారి తీస్తున్నా యనే చెప్పుకోవాలి. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించడం, కఠిన చట్టాలను అమలు చేయడం ద్వారా మాత్రమే ఇలాంటి నేరాలను ఆపవచ్చు.

# జిల్లా కలెక్టర్లకు పంచాయతీరాజ్ శాఖ కీలక ఆదేశాలు

తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది! సెప్టెంబర్ మొదటి వారంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నెల 29న జరిగే కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎన్నికల ప్రక్రియ వేగవంతం కానుంది!

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు అడుగులు పడుతున్నాయి. సెప్టెంబరు మొదటి వారంలో ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 29న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుని.. ఆ నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేయనున్నారు. దీని ఆధారంగా ఎన్నికల సంఘం సెప్టెంబరు చివరి నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేలా నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుదలగా ఉంది. శనివారం జరిగిన కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఐదుగురు మంత్రులతో ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు.



ఇక స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 29న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనున్న నేపథ్యంలో.. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాథమిక వివరాలను మరోసారి సరిచూసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియను చేపట్టారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సృజన శనివారం జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీలు, వార్డులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల పేర్లు, వాటి సంఖ్యను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, ఆ వివరాలను వెంటనే రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు.కొన్ని జిల్లాల్లో గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారడం, మరికొన్ని సమీపంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనం కావడం వంటి మార్పుల కారణంగా స్థానాల సంఖ్యలో గందరగోళం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉండేందుకు అధికారులు అప్రమత్తమయ్యారు. ఒకసారి తుది జాబితా ఖరారైతే, దానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సీట్ల కేటాయింపు జరగాల్సి ఉంటుంది. ఇందులో చిన్న పొరపాటు జరిగినా ఎన్నికల ప్రక్రియపై ప్రభావం పడుతుందని, రాజకీయ విమర్శలకు తావిస్తుందని అధికారులు భావిస్తున్నారు. అందుకే ఈ ప్రక్రియను కలెక్టర్ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 29న జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉందని సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు ఎలాంటి లోపాలు లేకుండా అన్ని వివరాలను సిద్ధం చేసి కేబినెట్ ముందు ఉంచేందుకు సిద్ధమయ్యారు. దీంతో త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.



# రేపే ఆఖరి తేదీ.. మిస్ చేసుకుంటే నిరాశే..

ఏపీ: ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏటా రూ.2000 అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఆగస్ట్ నాలుగో తేదీన తొలి విడుత నిధులను జమ చేసింది. అయితే సాంకేతిక అంశాలతో అక్కడక్కడా కొంతమంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం తొలివిడత నిధులు అందలేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారికి మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆ గడువు (ఆగస్ట్ 25) రేపటితో ముగియనుంది. దీంతో రైతులు త్వరపడాలని అధికారులు సూచిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రైతులకు ముఖ్య గమనిక. రైతన్నలకు అండగా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన కింద ఇప్పటికే అర్హులైన రైతులకు తొలివిడతగా రూ.7000 సాయం కూడా అందించారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేల రూపాయలు అందించగా.. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన కింద రూ.2000 అందించింది. దీంతో తొలివిడతలో అర్హులైన ఒక్కొక్క రైతు రూ.7000 లబ్ధి పొందారు.. అయితే సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు అందలేదు.

అలాంటి రైతులు అన్నదాత సుఖీభవ పథకం కోసం మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆగస్ట్ 25వ తేదీ వరకూ అన్నదాత సుఖీభవ పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు సమయం ఇచ్చింది. అయితే ఈ గడువు రేపటితో ముగియనుండటంతో అర్హులై ఉండి అన్నదాత సుఖీభవ సాయం అందని రైతులు త్వరపడాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. అలాగే ఏ కారణంతో అన్నదాత సుఖీభవ సాయం అందలేదనేదీ రైతులకు తెలియజేస్తున్నారు.

**అన్నదాత సుఖీభవ పథకం రాకపోవటానికి కారణాలు**

అన్నదాత సుఖీభవ డబ్బులు రాకపోవటానికి పలు కారణాలను అధికారులు చెప్తున్నారు. లబ్ధిదారుల్లో కొంతమంది చనిపోయి ఉండటం, అలాగే రైతుల బ్యాంక్ ఖాతాలకు ఎన్‌పీసీఐ మ్యాపింగ్ లేకపోవటం, ఆధార్ సీడింగ్ నమోదు చేయించుకోకపోవటం, ఈ కేవైసీ పెండింగ్ కారణాలతో సాయం అంది ఉండకపోవచ్చని చెప్తున్నారు. అలాగే భూముల క్రయవిక్రయాలు, పెళ్లిళ్ల సమయంలో పొలం కట్నంగా అందించడం, భూమి బదలాయింపు వంటివి కూడా కారణం కావచ్చని చెప్తున్నారు. అలాంటి వారి పేర్లు పెండింగ్ జాబితాలో ఉన్నాయని.. ఆయా రైతులు తమ సమస్యలను పరిష్కరించుకుంటే అన్నదాత సుఖీభవ పథకం సాయం అందుతుందని వివరిస్తున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు రేపే (ఆగస్ట్ 25) ఆఖరి రోజని.. అర్హులైన రైతులు త్వరపడాలని సూచిస్తున్నారు.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం పథకమైన పీఎం కిసాన్ యోజనతో కలిసి అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. కేంద్రం వాటాగా రూ.6000తో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14000 కలిపి ఏటా రూ.20000లను మూడు విడతల్లో రైతులకు అందించనుంది. ఒక విడతలో రూ.7000, రెండో విడతలో రూ.7000, మూడో విడతలో రూ.6000 చొప్పున అందించనున్నారు. ఈ క్రమంలోనే ఆగస్ట్ నాలుగో తేదీన అన్నదాతు సుఖీభవ తొలి విడత నిధులను 47 లక్షల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేశారు.

# అనంతపురంలో తీవ్ర ఉద్రిక్తత.. రంగంలోకి దిగిన ఎన్టీఆర్ అభిమానులు



అనంతపురం: జూనియర్ ఎన్టీఆర్ వార్ 2 సినిమా విడుదల సందర్భంగా చెలరేగిన వివాదం ఇంకా సద్దుమణగలేదు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దుగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ వార్ 2 విడుదల సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్‌పై అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు చేశారంటూ ఒక ఆడియో క్లిప్ వైరల్ అయ్యింది. దీంతో ఆగ్రహించిన ఎన్టీఆర్ అభిమానులు.. దగ్గుపాటి కార్యాలయాన్ని ముట్టడించారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దిగి వచ్చిన ఎమ్మెల్యే అది ఫేక్ ఆడియో క్లిప్ అని.. దాని వల్ల ఎవరైనా బాధ పడి ఉంటే క్షమించమని కోరాడు. దీంతో వివాదం కాస్త సద్దుమణిగినట్లే కనిపించింది. కానీ నేడు అనగా ఆదివారం నాడు మళ్లీ రాజుకుంది. జూనియర్ ఎన్టీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన అభిమానులు.. 48 గంటల్లోగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బహిరంగ క్షమాపణ చెప్పాలని.. అలానే ఆయనను టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలంటూ అల్టిమేటం జారీ చేశారు. ఆ గడువు కాస్త ముగియడంతో ఆదివారం నాడు ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎమ్మెల్యే దగ్గుపాటి నివాసాన్ని ముట్టడిస్తారనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆదివారం ఆయన ఇంటి దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. దగ్గుపాటి.. జూనియర్ ఎన్టీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఫ్యాన్స్ ఆందోళనకు దిగడమే కాక.. ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో అనంతపురంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# అప్పుడు జగన్.. ఇప్పుడు చంద్రబాబు.. సేమ్ టు సేమ్ డైలాగ్





ఏపీ: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమిలోని ఏ పార్టీకి కూడా టీవీ ఛానల్, పత్రిక లేదని, జగన్‌కు మాత్రం ఉన్నాయని అన్నారు. ఈ మాటలు విన్న జనాలు.. గతంలో జగన్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తు చేసుకుంటున్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగిన సభలో చంద్రబాబు, గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అర్హులకే పింఛన్లు అందిస్తామని, నేర చరిత్ర ఉన్నవారిని రాజకీయాలకు దూరం పెట్టాలని పిలుపునిచ్చారు.

తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కూటమిలో ఉన్న మూడు పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీలకు టీవీ ఛానల్ కానీ, పేపర్ కానీ లేదని తెలిపారు. కానీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు టీవీ, పేపర్ రెండు ఉన్నాయన్నారు. టీడీపీకి, పవన్ పార్టీకి అవి లేవంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు విన్న జనాలు గతంలో వైఎస్ జగన్ కూడా సేమ్ ఇదే డైలాగ్ కొట్టారని గుర్తు చేసుకుంటున్నారు.

గతంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. నేను ఏ టీవీ ఛానళ్లను, మీడియాను నమ్ముకోలేదు అని తెలిపారు. తనకు జనాలు అండగా ఉన్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల మాదిరి తనకు టీవీ ఛానళ్లు, పేపర్లు తోడుగా లేవని.. నిజాయతీ, దేవుడు మాత్రమే అండగా ఉన్నారని తెలిపారు. అప్పుడు చంద్రబాబు నాయుడు జగన్ వ్యాఖ్యలపై స్పందిస్తూ సాక్షి, బ్లూ మీడియా ఎవరిది అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా సేమ్ నాడు జగన్ అన్న డైలాగ్‌నే రిపీట్ చేశారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో టీవీ ఛానల్, పేపర్ ఉంది ఒక్క జగన్‌కే అన్నారు. టీడీపీ, జనసేనలకు టీవీ ఛానల్, పేపర్ లేవన్నారు. తన సొంత ఛానల్, టీవీల ద్వారా జనగ్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అవాస్తవాలను జనాల బుర్రల్లోకి ఎక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని మండి పడ్డారు.

అలానే ఏపీలోని ఆడబిడ్డలపై కొందరు నీచులు ఇష్టానుసారంగా పోస్టులు పెడుతున్నారంటూ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో దొంగలకు, వికలాంగులు కాని వాళ్లకు కూడా పింఛన్లు ఇచ్చారని ఆరోపించారు. పేదల ముసుగులోని దొంగలకు పింఛన్లు ఇస్తున్నారని.. వాళ్లందరికి తొలగించి అర్హులైన వారికే పెన్షన్ ఇస్తామని తెలిపారు. ప్రస్తుతం నేరచరిత్ర ఉన్నవాళ్లు రాజకీయాల్లోకి వచ్చారని సీఎం చంద్రాబాబు ఆరోపించారు. వారికి అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కలేదని.. అందుకే బయట కూటమి పాలనపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. హత్యలు, నేరాలు చేసేవారిని చేరదీయవద్దని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలానే వైఎస్సార్సీపీ నిర్లక్ష్యం వల్లనే పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని చంద్రబాబు తెలిపారు. వాళ్లు చేసిన తప్పును ఇతరులపై నెట్టడం వారికి ముందు నుంచే అలవాటన్నారు. ప్రస్తుతం వాలంటీర్ల వ్యవస్థ లేకున్నా ఇంటికి వెళ్లి మరీ పెన్షన్ అందజేస్తున్నామని.. జనాలు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు.

# వినాయక మండపాలకు క్యూఆర్ కోడ్ తప్పనిసరి..



ఏపీ: దేశవ్యాప్తంగా వినాయక చవితి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. వాడవాడలా గణనాథుడు కొలువుదీరనున్నాడు. ఇక గణేష్ పండుగ సందర్భంగా యువత హడావిడి చెప్పనక్కర్లేదు. వినాయకుడి విగ్రహాలను కొనుగోలు చేసి.. మండపాలకు తీసుకెళ్లే సమయంలోనూ గణేష్ ఆగమనం అంటూ.. ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి. వినాయకుడి విగ్రహాలు, మండపాల ఏర్పాటు కోసం ఏపీలో సింగిల్ విండో పద్ధతిలో వేగంగా అనుమతులు జారీ చేస్తున్నారు. https:///ganeshutsav.net అనే వెబ్‌సైట్ ద్వారా వినాయకుడి మండపాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏపీ పోలీసులు, అధికారులు సూచిస్తున్నారు.

వినాయకుడి విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేసేందుకు అనుమతి తప్పనిసరి. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుని పేరు, మొబైల్ నంబరు, ఈ-మెయిల్ ఐడీ, అడ్రస్, అసోసియేషన్ లేదా కమిటీ పేరు వంటి వివరాలు పొందుపరచాలి. అలాగే వినాయకుడి మండపం స్థలం, గణేష్ విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు వంటి వివరాలు తెలియజేయాలి. విగ్రహం ఏర్పాటుచేసే ప్రాంతం ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందనే వివరాలతో పాటుగా.. విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లను, వారి ఫోన్ నంబర్లను కూడా సమర్పించాల్సి ఉంటుంది. అలాగే నిమజ్జనం ఏరోజు, ఎన్ని గంటలకు చేస్తారు, ఎలాంటి వాహనం వినియోగిస్తున్నారనే దానికి సంబంధించిన పూర్తి చేసి వివరాలు నమోదు చేసి దరఖాస్తును సమర్పించాలి.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత పోలీసులు వచ్చి ఆ ప్రాంగణాన్ని పరిశీలిస్తారు. ఆ తర్వాత అనుమతులు మంజూరు చేస్తారు. ఇక దరఖాస్తు చేసుకున్న తర్వాత ఎన్‌వోసీ డౌన్ లోడ్ చేసుకోవడానికి https:///ganeshutsav.net/application Status లోకి వెళ్లాలి. అక్కడ మొబైల్ నంబర్ ఎంటర్ చేసిన వెంటనే ఎన్ఓసీతో పాటుగా నిబంధనలతో కూడిన క్యూఆర్‌కోడ్ వస్తుంది. దానిని డౌన్ లోడ్ చేసుకుని.. లామినేషన్ చేయించి వినాయకుడి మండపంలో ఉంచాలి. వినాయకుడి మండపం తనిఖీకి వచ్చే అధికారులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలను పరిశీలిస్తారని అధికారులు చెప్తున్నారు. మరోవైపు పోలీసుల అనుమతి లేకుండా గణేశుడి విగ్రహాలు, పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేయడానికి వీలు లేదు. అనుమతుల జారీ ప్రక్రియ పూర్తి ఉచితంగా చేపడుతున్నారు. అలాగే వినాయకుడి విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి, ఎక్కువ సౌండ్ వచ్చే సిస్టమ్‌లు, డీజేలు ఉపయోగించకూడదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అలాగే వినాయకుడి మండపాల ఏర్పాటుకు ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై సందేహాలు ఉంటే.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచిస్తున్నారు.

వినాయకుడి మండపాల ఏర్పాటు కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే పోలీసులు, రెవెన్యూ, విద్యుత్ శాఖ, పంచాయతీ లేదా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వీటిని పరిశీలించి.. ఆ మండపానికి క్యూఆర్ కోడ్‌ను కేటాయిస్తారని అధికారులు చెప్తున్నారు. మండపాల వద్ద ఏ ఘటనలు జరిగినా నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. అలాగే ప్రైవేటు స్థలంలో విగ్రహాలను ఏర్పాటు చేయాల్సి వస్తే.. స్థల యజమాని నుంచి రాతపూర్వకంగా అనుమతి తీసుకోవాలని సూచిస్తున్నారు.

# అదానీ సంస్థకు 1200 ఎకరాల భూమి కేటాయింపు

**ఆరేళ్ల క్రితం అనగా 2019లోనే ఈ ప్రాజెక్టు పూర్తయి అమల్లోకి వచ్చింది. అయితే తాజాగా రెవెన్యూ శాఖ ఈ భూకేటాయింపులకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది.**



ఏపీ: ప్రభుత్వం అదానీ సంస్థకు కడప జిల్లాలో 1200 ఎకరాల భూమి కేటాయించింది. 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు కోసం ఈ భూమిని 33 ఏళ్ల లీజు ప్రతిపాదికన కేటాయించింది. అయితే ఈ ప్రాజెక్టు 2019లో పూర్తయింది. భూమి లీజుకు సంబంధించి తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లీజు ఫీజు 2019 నాటి మార్కెట్ విలువ ఆధారంగా నిర్ణయించింది. అలానే ప్రతి ఐదు సంవత్సరాలకు 10శాతం పెరుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదానీ సంస్థకు రాష్ట్రంలో భారీ ఎత్తున భూమి కేటాయించింది. అయితే ఈ కేటాయింపులు ఇప్పుడు జరిగినవి కాదు. 9 సంవత్సరాల క్రితం అనగా 2016లోనే 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టుకు 1200 ఎకరాల ప్రభుత్వ భూమిని ముందస్తు పొజిషన్ కింద కేటాయించింది. ఆరేళ్ల క్రితం అనగా 2019లోనే ఈ ప్రాజెక్టు పూర్తయి అమల్లోకి వచ్చింది. అయితే తాజాగా రెవెన్యూ శాఖ ఈ భూకేటాయింపులకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్ట్‌కు 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన ఆ భూమిని కేటాయిస్తున్నట్లుగా ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే లీజు ఫీజు మాత్రం.. 2019 నాటి మార్కెట్ విలువ ఆధారంగానే ఉంటుందని తెలిపింది. అంటే 10 శాతం లీజు ఫీజు ఉంటుందని ఉత్తర్వుల్లో చెప్పుకొచ్చింది. అలానే ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి లీజు ఫీజు 10 శాతం పెరుగుతుందని ఉత్తర్వుల్లో వెల్లడించింది.

ఈ ప్రాజెక్ట్ విషయానికి వస్తే.. సుమారు పదేళ్ల క్రితం అనగా 2016లో గవర్నమెంట్ సంస్థ అయిన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ నుంచి.. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖకు ఒక దరఖాస్తు వచ్చింది. దాని సారాంశం ఏంటంటే.. అదానీ సోలార్ ఎనర్జీ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలోని ధోడియం, వడ్డిరాల గ్రామాల్లో 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలనుకుంటోందని తెలిపింది. అందుకు అవసరరమైన భూములు కేటాయించాలని కోరింది.

దీనికి నాటి ప్రభుత్వం ఆమోదం తెలిపి.. భూమి ధర, కేటాయింపు వివరాలను నిర్ణయించకుండానే.. ముందస్తు పొజిషన్‌కు అనుమతించింది. ధోడియం, వడ్డిరాలలో సుమారు 1200 ఎకరాలు, 94.36 ఎకరాల భూమిపై అదానీకి ముందస్తు పొజిషన్ ఇచ్చారు. ఆరేళ్ల క్రితం అనగా 2019 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేశారు. అయితే ఆ తర్వాత కూడా ఈ కంపెనీకి భూ కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయలేదు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పెద్దగా పట్టించుకోలేదు. కానీ తాజాగా ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన అధికారులు గతంలో చేసుకున్న భూకేటాయింపు ప్రతిపాదనలు తెప్పించుకున్నారు. ఏపీఎల్ఎమ్ఏలో భూకేటాయింపు విధానంపై చర్చించారు. దీని ప్రకారం 33 సంవత్సరాల ప్రతిపాదికన భూమిని 33 లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు. 2019 నుంచి లీజు కాలం అన్నట్లుగా, లీజు ఫీజును భూమి మార్కెట్ విలువలో 10 శాతంగా నిర్ధారించారు. ధోడియంలో ఎకరా భూమికి 3 లక్షల రూపాయలు, వడ్డిరాలలో ఎకరానికి 6.25 లక్షలుగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆర్టీసీ భారీ శుభవార్త..

ఏపీ: కూటమి ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఉచిత బస్సు పథకం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బస్సు పథకం అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య భారీగా పెరుగుతోంది. స్త్రీ శక్తి అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి ప్రతి రోజు సుమారు 21 లక్షల మంది మహిళలు ఈ పథకాన్నివినియోగించు కుంటున్నారని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు తెలిపారు.

పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం అమల్లో ఉంది. అయితే ఉచిత ప్రయాణం అమల్లోకి రావడం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉండటంతో.. కొన్ని ప్రాంతాల్లో మహిళలు, పురుషులు బస్సుల్లో ప్లేస్ దొరక్క ఇబ్బంది పడుతున్నారు. అయితే సమస్యను పరిష్కరించేందుకు ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది.

రద్దీని దృష్టిలో పెట్టుకుని.. త్వరలోనే 1,050 ఎలక్ట్రిక్ బస్సులు, 1,500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సిద్ధం అయ్యింది. కొత్త బస్సులు అందుబాటులోకి వస్తే రద్దీ తగ్గి.. ప్రయాణం సౌకర్యవంతంగా సాగుతుంది అంటున్నారు. ఇక ఈ ఉచిత బస్సు పథకం కింద తిరుమల కొండపైకి వెళ్లే బస్సుల్లో కూడా ఆడవారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. అయితే ఘాట్ రోడ్డు ప్రయాణం కారణంగా సీట్లు నిండే వరకు మాత్రమే అనుమతిస్తున్నారు. హస్పిటల్స్, పుణ్యక్షేత్రాలకు వెళ్లే మహిళలు, చిన్న ఉద్యోగాలు చేసే వారు ఈ పథకాన్ని అధికంగా వినియోగించుకుం టున్నారని ఆర్టీసీ తెలిపింది. అలానే తూర్పు గోదావరి నుంచి భద్రాచలానికి వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# సెప్టెంబర్ 7 దుర్గ గుడి మూసివేత..

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆలయాన్ని సెప్టెంబర్ 7న మూసివేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 7, మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఆలయాన్ని మూసివేయనున్నట్లు దుర్గమల్లేశ్వరస్వామి దేవస్థానం ప్రకటించింది. సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రహణం సమయం పూర్తయిన తర్వాత అనగా సెప్టెంబర్ 8న తెల్లవారు జామున 3 గంటలకు ఆలయాన్ని తెరిచి, సంప్రోక్షణ, అభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 7న కనకదుర్గమ్మ ఆలయాన్ని మూసి వేయనున్నారు. ఈమేరకు దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం కీలక ప్రకటన చేసింది. సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం ఏర్పడుతుంది. చంద్ర గ్రహణం నేపథ్యంలో సెప్టెంబరు 7వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటల నుంచి విజయవాడ దుర్గమ్మ ఆలయాన్ని మూసివేస్తున్నట్టుగా ప్రకటిం చారు. దీనికి సంబంధించిన వివరాలను ఆలయ ఈవో వెల్లడించారు. సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడనుండ టంతో అమ్మవారి ఆలయం తలుపులు మూసివేయమని వైదిక కమిటీ తెలిపిందని చెప్పారు. సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి 9. 56 గంటల నుంచి అర్ధరాత్రి 1.26 గంటల వరకు చంద్రగ్రహణ సమయం కొనసాగుతుంది అన్నారు. చంద్రగ్రహణం నేపథ్యంలో సెప్టెంబర్ 7 మధ్యాహ్నం 3.30 గంటల నుంచి కనక దుర్గమ్మవారి ప్రధాన ఆలయంతో పాటుగా మల్లేశ్వర స్వామి, ఇతర ఉపాలయాలన్నింటినీ మూసివేస్తున్నట్టు ప్రకటించారు. గ్రహణకాలం ముగిసిన తర్వాత అనగా సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు గుడి తలుపులు తెరిచి సంప్రోక్షణ, స్నపనాభిషేకం వంటి క్రతువులు నిర్వహిస్తామని వెల్లడించారు. అనంతరం అర్చన, మహానివేదన, హారతి వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

# పొలిటికల్ ఎంట్రీపై నారా రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలు..



రాజమండ్రి: రాజకీయ అరంగేట్రంపై యంగ్ హీరో నారా రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన నటించిన సుందరకాండ సినిమా విడుదల సందర్భంగా రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పొలిటికల్ ఎంట్రీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన కుటుంబం నుంచి వచ్చిన వారు రాజకీయాల్లో ఎంతో గొప్ప స్థాయికి చేరుకున్నారని తెలిపారు. తాను రాజకీయాల్లోకి వస్తే.. ఆ విషయం తప్పకుండా మీడియాకు చెబుతాను అన్నారు.

మన దేశంలో సినిమాలు, రాజకీయాలకు విడదీయరాని సంబంధం ఉంది. సినిమాల్లో రాణించిన వారిలో చాలా మంది రాజకీయాల్లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నేటికి కూడా చాలా మంది సినీ సెలబ్రిటీలు రాజకీయాల్లో రాణిస్తున్నారు. ఇప్పుడీ జాబితాలోకి మరో వ్యక్తి చేరారు. ఆయనే నారా రోహిత్ . రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రోహిత్ సినిమాల్లో రాణిస్తున్నారు. తాజాగా తన పొలిటికల్ ఎంట్రీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాలిటిక్స్, సినిమాల్లోకి వస్తే ఆపేది ఎవరని ఆయన ప్రశ్నించారు.

తాజాగా నారా రోహిత్ రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి వస్తే తప్పకుండా అందరికి చెబుతాను అన్నారు. తన పెదనాన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అన్నయ్య నారా లోకేష్ వీరంతా తమ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి రాణిస్తున్నారని తెలిపారు. తాను రాజకీయాల్లోకి వస్తే తనను ఎవరూ ఆపరని చెప్పుకొచ్చారు. నిజంగానే తాను పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇస్తే.. కచ్చితంగా అందరికి చెబుతాను అన్నారు. నారా రోహిత్ హీరోగా నటించిన సుందరకాండ సినిమా ఆగస్టు 27న విడుదల కాబోతుంది. దీంతో చిత్ర బృందం రాజమండ్రిలో సందడి చేసింది. ఈ సందర్భంగా నారా రోహిత్ మాట్లాడుతూ.. రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

నారా రోహిత్ హీరోగా నటించిన సుందరకాండ సినిమాలో ప్రతివాఘువి, శ్రీదేవి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి సంతోష్ నిర్మాతగా ఉన్నారు. చిత్రబృందం మాట్లాడుతూ.. పాత సుందరకాండ సినిమాకి ఈ సినిమాకి ఎలాంటి పోలిక లేదన్నారు. అందుకే ఈ సినిమాకు రెండు ఒకటి కాదు అనే ట్యాగ్ లైన్ పెట్టామని తెలిపారు. ఇది కుటుంబ కథ చిత్రమని, లవ్ స్టోరీతో తెరకెక్కిచాము అన్నారు. నారా రోహిత్ విషయానికి వస్తే.. ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. నారా రోహిత్. హీరోగా మాత్రమే కాక నిర్మాతగా కూడా మారి మంచి చిత్రాలు తెరకెక్కిస్తున్నారు. రోహిత్ తండ్రి నారా రామ్మూర్తి నాయుడు. కొన్నాళ్ల క్రితమే ఆయన చనిపోయారు. నారా రోహిత్ న్యూయార్క్ ఫిలిం అకాడమీలో శిక్షణ పొందరు. ఈయన.. బాణం, అసుర, సోలో, రౌడీ ఫెలో, ప్రతినిధి 1, 2 చిత్రాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం సుందరకాండ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

# చిరంజీవి అలాంటివాడు కాదు..






ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ , మెగాస్టార్ చిరంజీవి మధ్య ఎంతో కాలంగా అనుబంధం కొనసాగుతోంది. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా మాట్లాడే యండమూరి కొన్నిసార్లు మెగా ఫ్యాన్స్ నుంచి ట్రోలింగ్‌కి కూడా గురయ్యారు. యండమూరి రాసిన అభిలాష, రాక్షసుడు, డబ్బు ది పవరాఫ్ డబ్బు, నల్లంచు తెల్లచీర వంటి నవలలు చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కాయి.

యండమూరి డైరెక్షన్లో చిరంజీవి ఓ సినిమాలో నటించారు. అదే 'సువర్ణపురం పోలీస్‌స్టేషన్'. కానీ ఈ సినిమా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా శనివారం కళారవిందం సంస్థ యండమూరి వీరేంద్రనాథ్‌కి జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిరంజీవితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన గురించి కొన్ని కీలక విషయాలు వెల్లడించారు.

'చిరంజీవి సినిమా నిర్మాణంలో, కథల విషయంలో కల్పించుకుని డైరెక్టర్లకు సూచనలు చేస్తుంటారని చాలామంది అనుకుంటారు. కానీ అది నిజం కాదు. ఆయనతో నేను 15 సినిమాలకు పనిచేశా. తనకు సంబంధం లేని విషయాల్లో ఆయన ఏనాడూ వేలు పెట్టడం చూడలేదు. ఆయన కేవలం నటుడిగా తన పని తాను చేసుకుని వెళ్లిపోయారు. చిరంజీవిపై ఇలాంటి వార్తలు రావడం కరెక్ట్ కాదు' అని యండమూరి వీరేంద్రనాథ్ తెలిపారు. చిరంజీవిపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కొంతకాలం క్రితం ఓ ఇంజనీరింగ్ కాలేజీ ఫంక్షన్ కు చీఫ్ గెస్టుగా హాజరైన యండమూరి వీరేంద్రనాథ్.. చిరంజీవి కుమారుడు రామ్‌చరణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రామ్‌చరణ్‌ని హీరోని చేయాలని చిన్నప్పటి నుంచి వాళ్లమ్మ సురేఖ వాడికి కరాటే, డ్యాన్స్ నేర్పించేది. చరణ్‌కి దవడ సరిగ్గా ఉండేది కాదు. ఆపరేషన్ చేసి దాన్ని సవరించారు. 'మగధీర'తో వాడు స్టార్ హీరో అయ్యాడు' అని అన్నారు. అప్పట్లో ఆయన చేసిన వ్యాఖ్యలు మెగా ఫ్యాన్స్‌కి ఆగ్రహం తెప్పించాయి.

# ఆ రిలేషన్స్‌తో జీవితం నాశనమైంది..



బాలీవుడ్‌లో ఓ దశాబ్దం పాటు అగ్ర హీరోయిన్‌గా కొనసాగి ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించింది మనీషా కొయిరాలా. సుభాష్ ఘయ్ తీసిన '1942 ఎ లవ్ స్టోరీ' సినిమాలో మనీషా కొయిరాలా అందాన్ని మర్చిపోవడం బాలీవుడ్ ప్రేక్షకులకి అంత తేలిక కాదు. అంతలా మెస్మరైజ్ చేసింది మనీష. నేపాల్‌లో పుట్టి పెరిగిన మనీషా 'సౌదాగర్' అనే హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆపై తెలుగు, తమిళ తెరపైనా తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరించింది. 'క్రిమినల్' మూవీలో ఆమె అందాలు, అమాయకత్వం తెలుగు ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. సౌత్‌లో ఆమె చేసిన బొంబాయి, ఒకేఒక్కడు చిత్రాలు ఘనవిజయం సాధించాయి. 2010లో తమ దేశానికి చెందిన వ్యాపారవేత్త సామ్రాట్ దహల్‌ను పెళ్లి చేసుకోగా.. 2012లో వీరిద్దరూ విడిపోయారు. అనుకోకుండా అదే ఏడాది అండాశయ క్యాన్సర్ బారిన పడింది. రెండేళ్ల పాటు చికిత్స తీసుకున్నాక దాని నుంచి కోలుకుని సాధారణ జీవితాన్ని గడుపుతోంది. ప్రస్తుతం తన వయసు పాత్రలు పోషించేందుకు సిద్ధమై బాలీవుడ్‌లో అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించి అనేక విషయాలు షేర్ చేసుకుంది.

వెండితెరపై గ్లామర్‌ను గుబాళింపజేసిన మనీషా కొయిరాలా చాలా అఫైర్లు నడిపించినట్లు బాలీవుడ్‌లో కథలు కథలుగా చెప్పుకునేవారు 1996లో 'అగ్ని సాక్షి'లో కలిసి నటించినప్పుడు ఆమెకు నానా పటేకర్‌తో అనుబంధం ఏర్పడింది. అప్పటికే పెళ్లయిన నానా పటేకర్ తరుచూ తెల్లవారుజామున మనీషా ఇంటి నుంచి తిరిగి రావడాన్ని చాలామంది గమనించేవారు. తమ గురించి ఎవరేమనుకున్నా వారు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరించేవారు. ఆ తర్వాత 'సౌదాగర్'లో నటించిన వివేక్ ముష్రాన్‌తో, 'మార్కెట్' సినిమాలో ఆర్యన్ వెడ్‌తోనూ ఆమె సంబంధాలు కొనసాగించినట్లు వార్తలొచ్చాయి. అలాగే డీజే హుస్సేన్, క్రిస్పిన్ కొనరాయ్, సిసిల్ అంథోనీ, డోరిస్ వంటి పేర్లు కూడా వినిపించాయి. ఈ మొత్తం అనుభవాల తర్వాత 2010లో సామ్రాట్ దహాయ్‌ని ఆమె వివాహం చేసుకోగా రెండేళ్లకే విడాకులు తీసుకుంది.

తాజాగా తన రిలేషన్స్ గురించి మనీషా కొయిరాలా స్పందిస్తూ.. 'నా లైఫ్‌లో ఈ రిలేషన్‌షిప్స్ వల్ల చాలా టైమ్, ఎనర్జీ వేస్ట్ చేసుకున్నాను. ఇది నా వ్యక్తిగత జీవితంపైనా ప్రభావం చూపించింది. ప్రస్తుతం నేను సింగిల్‌గా ఉన్నా జీవితం ప్రశాంతంగా ఉంది. ఒంటరితనపు భావన కలుగుతున్నా కొన్ని సమయాల్లో ఆ ఆలోచనల నుంచి బయటికొచ్చి స్వతంత్రంగా జీవించడం గొప్ప అనుభవం' అని చెప్పుకొచ్చింది మనీషా కొయిరాలా.

# మెగాఫోన్ పట్టనున్న సమంత..



తన అభినయంతో ప్రేక్షకులను అలరించిన సమంత, నిర్మాతగా కూడా తన ప్రతిభను నిరూపించుకుంది. ఫిలిం నగర్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, సమంత త్వరలోనే దర్శకురాలిగా మారనుందట. ఈ ప్రాజెక్ట్ కోసం కథను కూడా సిద్ధం చేసిందని చెబుతున్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో సమంత సినిమాలు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. నిర్మాతగా 'శుభం' అనే చిత్రాన్ని తీయగా ప్రేక్షకులు ఆదరించారు. ఇప్పుడు దర్శకురాలిగా కూడా సమంత తన ప్రతిభను చూపుతుందా అన్న ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.

హీరోయిన్ సమంత గురించి పరిచయం అక్కర్లేదు. 2010లో 'ఏం మాయ చేశావె' అంటూ ప్రేక్షకుల్ని మాయ చేసిన ఈ చెన్నై చంద్రం అక్కడి వెనుదిరిగి చూసుకోలేదు. తెలుగు, తమిళ భాషల్లో అగ్ర హీరోలందరితో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఆ తర్వాత అక్కినేని నాగచైతన్యని వివాహం చేసుకోగా.. మూడేళ్లకే వారి బంధం బీటలు వారింది. విడాకుల తర్వాత ఊ అంటామా మామా ఊఊ అంటావా అంటూ 'పుష్ప'లో ఐటెమ్ సాంగ్‌తో ఇరగదీసింది. 'ది ఫ్యామిలీ మెన్' వెబ్ సిరీస్‌లో శృంగార సన్నివేశాల్లో రెచ్చిపోయి నటించింది. కొన్నాళ్ల క్రితం మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సమంతా చాలా ఇబ్బందులు పడింది. దాని చికిత్స కోసం విదేశాలకు సైతం వెళ్లింది. ఈ మధ్యకాలంలో నిర్మాతగా మారిని ఆమె ట్రాటాలా మూవింగ్ పిక్చర్స్ అనే బ్యానర్ ఏర్పాటు చేసిన కొత్త నటీనటులతో 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. నిర్మాతగా తొలి చిత్రంతోనే హిట్టు అందుకున్న సామ్.. తాజాగా 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తూనే దానికి నిర్మాతగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా బాలీవుడ్‌లో 'సిటాడెల్' వెబ్ సిరీస్‌తో ఆకట్టుకున్న ఆమె మరో ఆసక్తికరమైన వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది.

తాజాగా సమంతకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు నటిగా, నిర్మాతగా డ్యుయెల్ రోల్ పోషించిన సమంత.. ఇప్పుడు మెగా ఫోన్ పట్టబోతుందట. ఈ వార్త ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది. ఓ వైపు నటిగా, నిర్మాతగా సినిమాలతో బిజీగా ఉంటూనే మరోవైపు ఎంట్రప్రెన్యూర్‌గా సమంత అనేక రంగాల్లో రాణిస్తోంది. చాలా సంస్థల్లో పెట్టుబడులు పెట్టి కోట్ల రూపాయలు ఆర్జిస్తోంది. ఇంత బిజీగా ఉన్న ఆమె ఇప్పుడు దర్శకురాలిగా మారాలని నిర్ణయించుకోవడం ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఓ కథని సిద్ధం చేసుకుందని.. త్వరలోనే ఈ ప్రాజెక్టు సెట్స్ మీదికి వెళ్లనుందని వార్తలు వినిపిస్తున్నాయి. తన సొంత బ్యానర్‌పై అందరూ కొత్త నటీనటులతో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారట. అంటే ఈ సినిమాకి నిర్మాత, డైరెక్టర్ సమంతనే అన్నమాట. అయితే ఈ వార్త నిజమా? కాదా? అన్నది తేలాల్సి ఉంది.

# హీరోగా మహేష్ బాబు అన్న కొడుకు..





ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో రాబోతున్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న రమేష్ బాబు కొడుకు జయకృష్ణ త్వరలో తెరంగేట్రం చేయనున్నాడు. 'Rx100' డైరెక్టర్ అజయ్ భూపతి చేతుల మీదుగా ఈ నట వారసుడు హీరోగా పరిచయం కాబోతున్నాడని చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ, ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం వచ్చే నెలలో ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీని జయకృష్ణకు జోడీగా పరిశీలిస్తున్నారని అంటున్నారు. దాదాపు ఈ యంగ్ బ్యూటీనే హీరోయిన్ గా ఫైనలైజ్ చేసే అవకాశం ఉందని ఫిలిం సర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు. రాషా ఈ ఏడాది ప్రారంభంలో 'ఆజాద్' అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఇప్పుడు జయకృష్ణ డెబ్యూ మూవీతో టాలీవుడ్ లో అడుగుపెట్టనుందని తెలుస్తోంది.

ఒకప్పుడు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా రాణించిన రవీనా టాండన్.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 'రథ సారథి', 'బంగారు బుల్లోడు', 'ఆకాశ వీధిలో' 'పాండవులు పాండవులు తుమ్మెద' వంటి తెలుగు చిత్రాల్లో నటించారు. సెకండ్ ఇన్నింగ్స్ లో సపోర్టింగ్ రోల్స్ తో బిజీగా గడుపుతోంది. 'కేజీఎఫ్ 2' లాంటి చిత్రాల్లో కీలక పాత్రల్లో మెరిశారు. అయితే ఇప్పుడు తన కుమార్తె రాషా తడానీని హీరోయిన్ గా నిలబెట్టాలని రవీనా భావిస్తున్నారు. 'ఆజాద్' ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, రాషాకి మంచి పేరు తెచ్చిపెట్టింది. రవీనా టాండన్ కూతురు తెలుగు డెబ్యూ గురించి గతేడాదే వార్తలు వచ్చాయి. నందమూరి మోక్షజ్ఞ, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబోలో అనౌన్స్ చేసిన చిత్రంలో రాషా తడానీని కథానాయికగా తీసుకోబోతున్నారని ప్రచారం జరిగింది. కానీ ఆ ప్రాజెక్ట్ ఇంతవరకూ పట్టాలెక్కలేదు. అసలు సినిమా ఉందో లేదో కూడా ఎవరికి తెలియడం లేదు. ఇంతలోనే అమ్మడు ఇప్పుడు ఘట్టమనేని వారసుడి సరసన హీరోయిన్ గా కనిపించనుందని అంటున్నారు. 'Rx100', 'మహాసముద్రం', 'మంగళవారం' లాంటి డిఫరెంట్ సినిమాలు తెరకెక్కించిన అజయ్ భూపతి.. జయకృష్ణ కోసం ఓ మంచి ఎమోషనల్ లవ్ స్టోరీని రెడీ చేశారట. ఒకరిద్దరు పెద్ద నిర్మాతలు కలిసి ఈ నట వారసుడిని లాంచ్ చేసే బాధ్యత తీసుకున్నారని టాక్. సెప్టెంబర్ నెలాఖరున, లేదా అక్టోబర్ లో ఈ సినిమా సెట్స్ పైకి రానుందని అంటున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్, మ్యూజిక్ సిటింగ్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తారేమో చూడాలి.

# 'రాగిణి'గా తమన్నా..



సినిమా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తూ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్న మిల్కీ బ్యూటీ తమన్నా, ఇప్పుడు మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్‌లో అడుగుపెట్టబోతుందట. బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన 'రాగిణి MMS ఫ్రాంచైజీ మూడో భాగంలో తమన్నా హీరోయిన్‌గా వస్తుందనే టాక్ ఫిలిం నగర్లో గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి ఏక్తా కపూర్‌తో తమన్నా చర్చలు జరిపిందని, ఇద్దరూ పాజిటివ్‌గా ఉన్నారని సమాచారం. సన్నీ లియోన్ చేసిన లి'రాగిణి MMS 2' లో బోల్డ్ రోల్ గుర్తుండేలా నిలిచింది. ఇప్పుడు తమన్నా కూడా కంఫర్ట్ జోన్లను బ్రేక్ చేసి బోల్డ్ రోల్‌కి సిద్ధమవుతుందని టాక్ వినిపిస్తోంది.

గతంలో ఇండియన్ సినిమాలంటే ఫ్యామిలీ సెంటిమెంట్, లవ్ స్టోరీలు వచ్చేవి. అప్పుడప్పుడు క్రైమ్ థ్రిల్లర్లు సందడి చేసేవి. అయితే మారుతున్న కాలంతో పాటు మన ఇండస్ట్రీ కూడా మారిపోయింది. హాలీవుడ్ రేంజులో యాక్షన్ థ్రిల్లర్లు, అడల్ట్ మూవీలు తెరకెక్కుతున్నాయి. పాతతరంలో పద్ధతిగా చీరలు, లంగావోణీలు కట్టుకుని కనిపించే హీరోయిన్లు ఇప్పుడు స్కర్టు, బికినీలు వేసుకుని అందాలు ఆరబోస్తున్నారు. పాత సినిమాల్లో వ్యాంప్ పాత్రలు, ఐటెమ్ సాంగ్స్‌కి ప్రత్యేక తారలు ఉండేవారు. తెలుగులో అయితే జ్యోతిలక్ష్మి, జయమాలిని, సిల్క్‌స్మిత, అనురాధ, అల్ఫాన్సా లాంటి వారు ఉండేవారు. ఇప్పుడైతే హీరోయిన్లే ఐటెమ్ సాంగ్స్ చేసేస్తున్నారు. ఇక బాలీవుడ్‌లో అయితే వేరే చెప్పనక్కర్లేదు. సినిమాల్లో ఎక్స్‌పోజింగ్, మితిమీరిన శృంగార సన్నివేశాలు కనిపిస్తుంటాయి. ఆ కోవలోనే వచ్చిన చిత్రం 'రాగిణి MMS 2'. ఇందులో శృంగార తార సన్నీలియోన్ రెచ్చిపోయి నటించింది. కమర్షియల్‌గానూ విజయం సాధించిన ఈ మూవీ సన్నీలియోన్‌కి బాలీవుడ్‌లో మంచి బ్రేక్ ఇచ్చింది. అంతకుముందు వచ్చిన 'రాగిని ఎంఎంఎస్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిన ఈ మూవీని బాలాజీ మోషన్ పిక్చర్స్, ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై జయసింహ గుప్తా, సునీల్ మౌర్య ప్రదాన్ కలిసి నిర్మించారు. దీనికి భూషణ్ పటేల్ దర్శకత్వం వహించారు.

తాజాగా ఈ చిత్రానికి కొనసాగింపుగా 'రాగిణి ఎంఎంఎస్ 3'ని తెరెక్కించే పనిలో మేకర్స్ ఉన్నారట. ఈ మూవీలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా నటించనుందన్న వార్త హల్‌చల్ చేస్తోంది. రెండో భాగంగా సన్నీలియోన్ చూపించిన గ్లామరస్ అండ్ బోల్డ్ ప్రజెన్స్‌ని ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. మరి ఇప్పుడు మూడో భాగంలో నటించనున్న తమన్నా ఏ మేరకు ఆకట్టుకుంటుందోనని బాలీవుడ్ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. దీనిపై నిర్మాత ఏక్తా కపూర్‌తో తమన్నా చర్చించిందని, ఇద్దరూ దీనిపై పాజిటివ్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించి డీల్ క్లోజ్ అయ్యే అవకాశాలున్నాయని బీటౌన్‌లో టాక్ నడుస్తోంది.

# ఎన్టీఆర్‌తో కలిసి నటిస్తా





'బాణం' చిత్రంతో వెండితెరకు పరిచయమై విభిన్న చిత్రాలతో ఎంతో ప్రేక్షకుల్ని అలరిస్తూ వస్తున్నాడు నారా రోహిత్. సోలో, రౌడీ ఫెలో, అసుర, శంకర, అప్పట్లో ఒకడుండేవాడు, ప్రతినిధి, ఆటగాళ్లు, ప్రతినిధి 2, భైరవం.. తదితర చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ' సుందరకాండ 'తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు వస్తున్నాడు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించాడు. నారా రోహిత్‌కు జంటగా శ్రీదేవి విజయ్‌కుమార్ నటిస్తోంది. ఆగస్టు 27న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో నారా రోహిత్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ జోరుమీదున్నారు. అనేక అంశాలపై తన అభిప్రాయాలు చెబుతూ కొద్దిరోజులు తెగ వైరల్ అవుతున్నారు. 'వార్ 2' కంటే 'కూలీ' మూవీయే బాగుంది. అందుకు 'వార్ 2' చూడొద్దని నా ఫ్రెండ్స్‌కి చెప్పాను' అని నారా రోహిత్ అన్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజా దీనిపై ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ప్రశ్న ఎదురుకాగా ఆయన సమాధానమిచ్చారు. 'వార్ 2' కాంట్రవర్సీ నా దృష్టికి వచ్చింది. కానీ నేను ఆ ఆడియో వినలేదు. దాని గురించి స్పందించాలని కూడా అనుకోవడం లేదు. ఎన్టీఆర్‌తో నాకు మంచి స్నేహం ఉంది. మంచి కథ దొరికితే ఎన్టీఆర్‌తో కలిసి నటించేందుకు నేను సిద్ధమే' అని చెప్పుకొచ్చారు నారా రోహిత్. 'వార్ 2' వివాదంపై నారా రోహిత్ స్పందించడంతో ఈ వివాదం ఇక్కడితో ముగిసే అవకాశముంది. మూవీ గురించి మాట్లాడుతూ.. 'సుందరకాండ' మూవీ కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా. ఇందులో లవ్‌తో ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉంటాయి. అందరికీ కచ్చితంగా నచ్చుతుందని నమ్మకముంది. ఈ సినిమాల్ని పెదనాన్న చంద్రబాబునాయుడు, సోదరుడు లోకేష్ చూస్తూ ఉంటారు. ఈ చిత్రాన్ని కూడా వాళ్లకి చూపిస్తా. రాజకీయాల్లోకి తప్పకుండా వెళ్తాను. కానీ ఎప్పుడు వెళ్లాలి అన్నదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. టైమ్ వస్తే అన్నీ అవే జరిగిపోతాయి' అన్నారు నారా రోహిత్.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,